

శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి ప్రసన్నం


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




శ్రీ శ్రీ శ్రీ పొలతల అక్క దేవతలు


సంపుటి : 03 సంచిక : 126 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 16-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## పేర్ని నాని పాపం పండింది..

# అవినీతి సొమ్ము కక్కిస్తాం

### తప్పు చేసిన వారిని చట్టం వదిలిపెట్టదు

మాజీ మంత్రి పేర్ని నానిపై కొల్లు రవీంద్ర ఫైర్

టిడ్కో ఇళ్లు, సీఆర్జెడ్ భూముల కేటాయింపులపై పేర్ని నానిని నిలదీత

మెడికల్ కాలేజీ భూ సేకరణలో రూ.8 కోట్ల అవకతవకలు జరిగాయని ఆరోపణ

పేర్ని నాని సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లిందని విమర్శ

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై రాష్ట్ర గనులు, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.



వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై రాష్ట్ర గనులు, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పేర్ని నాని పాపం పండిందని, గత ఐదేళ్లలో ఆయన దోచుకున్న అవినీతి సొమ్మును కక్కిస్తామని,

## సర్పంచ్, ఎంపీటీసీల లిస్టు ఇవ్వండి



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఏడాదిన్నర తరువాతే పదవుల పంపకంపై ముందుడగు వేసింది.

తొలుత ఆశావాహులైన కొందరు నేతలకు నామినేటెట్ పోస్టులను పార్టీ కట్టబెట్టింది.కొద్దిరోజుల కిందటే పీసీసీ కార్యవర్గాన్ని అధినాయకత్వం ప్రకటిచింది.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఏడాదిన్నర తరువాతే పదవుల పంపకంపై ముందుడగు వేసింది. మిగతా 2లో

## నిజాయతీపరులైన జర్నలిస్టులకు

# ఈ తీర్పు వజ్రాయుధం లాంటిది

### వాక్ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం రక్షణపై ఇది గట్టి సందేశం

ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో ఊరట

కొమ్మినేని అరెస్ట్ అక్రమమని తేల్చిన సర్వోన్నత న్యాయస్థానం

ఆయన్ను వెంటనే విడుదల చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ

విశ్లేషకుడి వ్యాఖ్యలతో కొమ్మినేనికి సంబంధం లేదని కోర్టు స్పష్టీకరణ



ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆయన అరెస్ట్‌ను అక్రమమైనదిగా సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. అంతేకాకుండా, శ్రీనివాసరావును తక్షణమే విడుదల చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## 'తప్పుడు వివాదాన్ని సృష్టించిన వారంతా క్షమాపణలు చెప్పాలి'



- సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్ట్‌పై సుప్రీంకోర్ట్ ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు.
- మహిళలను కించపరిచారంటూ లేని దానిని ఆపాదిస్తూ కూటమి పార్టీల నేతలు తాము చేసిన బురద రాజకీయంకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## వైకాపా ఆ వ్యాఖ్యలు విత్‌డ్రా చేసుకోకపోతే న్యాయపోరాటం

### అర్హులందరికీ సాయం.. తల్లికి వందనంపై మంత్రి లోకేశ్ సమీక్ష

### మీకు 24 గంటల టైం ఇస్తున్నా'..

### 'తల్లికి వందనం'పై మీ రూల్సే పాటిస్తున్నాం..

'తల్లికి వందనం'పై మీ రూల్సే పాటిస్తున్నాం.. మమ్మల్ని ప్రశ్నించే హక్కు మీకెక్కడిది?

'తల్లికి వందనం' కింద 67.27 లక్షల విద్యార్థులకు రూ.8,745 కోట్లు

అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం అందిస్తామన్న లోకేశ్

గత సర్కారు కన్నా ఏటా రూ.3,205 కోట్లు అధికంగా కేటాయింపు

విద్యా రంగంలో కీలక సంస్కరణలు, వన్ క్లాస్-వన్ టీచర్ విధానం

ఫిర్యాదుల కోసం మనమిత్ర వాట్సాప్, సచివాలయాల్లో అవకాశం

విజయవాడ: తల్లికి వందనంలో రూ.13వేలు ఇచ్చి రూ.2వేలు నా ఖాతాల్లో పడ్డాయన్న వైకాపా నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. రూ. 2వేలు

గత విద్యాశాఖ మంత్రికి కనీస పరిజ్ఞానం కూడా లేదని, యూడైస్ డేటాలో ప్రీప్రైమరీ, ఎల్‌కేజీ, యూకేజీ పిల్లల వివరాలు కూడా కలిపి తప్పుడు లెక్కలు చూపారని లోకేష్ ఆరోపించారు. "తల్లికి వందనం పథకానికి గత ప్రభుత్వం విధించిన అవే నిబంధనలను, అవే అర్హతలను తాము పాటిస్తున్నప్పుడు, తమను ప్రశ్నించే అర్హత, హక్కు వారికి ఎక్కడిది?" అని లోకేశ్ నిలదీశారు.



## లోకేశ్ విసిరిన సవాల్ స్వీకరించే ధైర్యం వైకాపాలో ఒక్కరికైనా ఉందా..?



- తల్లికి వందనం పథకం కింద ఒక్క రోజులో విద్యార్థులకు రూ.10 వేల కోట్ల లబ్ధి ఓ రికార్డు అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.
- పాఠశాలలు తెరిచిన రోజే పుస్తకాలు, నాణ్యమైన విద్యా కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు వివరించారు.తల్లులకు చేకూర్చే లబ్ధి చూసి ఓర్వలేకే ఈ పథకంపై వైకాపా విష ప్రచారం చేస్తోందని ఆయన మండిపడ్డారు.

## ఇప్పటికైనా ఒప్పందం చేసుకోండి

ఇరాన్ అణు సమస్యను దౌత్య మార్గాల్లో పరిష్కరించుకునేందుకు అమెరికా కట్టుబడి ఉందని ఇప్పటికే ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే.



ఇరాన్ అణు సమస్యను దౌత్య మార్గాల్లో పరిష్కరించుకునేందుకు అమెరికా కట్టుబడి ఉందని ఇప్పటికే ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే.తాజాగా అణు ఒప్పందంపై మిగతా 2లో

## ఇరాన్ గుండెలపై కొట్టాము..!

ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులతో పశ్చిమాసియా మళ్లీ రగులుతోంది.



జెరూసలెం: ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులతో పశ్చిమాసియా మళ్లీ రగులుతోంది. ఈ ఉద్రిక్తతలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పందించారు.ఇరాన్ అణు లక్ష్యాలను దెబ్బతీసేందుకు 'ఆపరేషన్ రైజింగ్ లయన్ ను మిగతా 2లో

## ఇజ్రాయెల్ దాడులతో మాకు సంబంధం లేదు

ఇరాన్ పై ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. దీనిపై తాజాగా అమెరికా స్పందిస్తూ.. ఈ దాడులతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది.



ఇరాన్ పై ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. దీనిపై తాజాగా అమెరికా స్పందిస్తూ.. ఈ దాడులతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది.యూఎస్ విదేశాంగ మంత్రి మిగతా 2లో

## ఉప్పల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చుదిద్దుతా



- ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.
- ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మిగతా 2లో

## విద్యా ప్రమాణాల

# పెంపే మా లక్ష్యం



### రాష్ట్రంలో కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నాం

### విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్..

### ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమన్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు.

రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు.



హైదరాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. మిగతా 2లో

## జూలై నాటికి సర్పంచ్ ఎన్నికలు



- స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది.
- ఈ క్రమంలోనే లోకల్ బాడీ ఎన్నికలపై తాజాగా మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.
- సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించబోతున్నామని, ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుందని చెప్పారు.

స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే లోకల్ బాడీ ఎన్నికలపై తాజాగా మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.మహబూబాబాద్ జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను మిగతా 2లో

# ఇప్పటికైనా ఒప్పందం చేసుకోండి

ఇరాన్‌కు ట్రంప్ మరోసారి హెచ్చరికలు చేశారు. దాడులతో విపరీత పరిణామాలే తప్ప సాధించేదేమీ లేదని.. ఇకనైనా అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకోవాలన్నారు. పరిస్థితి చేయి దాటకముందే తమతో చర్చలు జరపాలని స్పష్టం చేశారు.ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడుల అనంతరం ట్రంప్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తమతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్‌కు ఒక అవకాశం తర్వాత మరో అవకాశం ఇస్తూ వచ్చానన్నారు. యూఎస్‌తో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని ఎన్నిసార్లు సూచించినప్పటికీ అందుకు టెహ్రాన్ అంగీకరించలేదని పేర్కొన్నారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని అత్యుత్తమ, అత్యంత ప్రాణాంతకమైన సైనిక పరికరాలను అమెరికా తయారు చేస్తోందని.. అందులో అనేకం ఇజ్రాయెల్ వద్ద ఉన్నాయని తెలిపారు. వాటిని ఎలా ఉపయోగించాలో కూడా ఆ దేశానికి తెలుసని.. తర్వాత పరిస్థితి తాను ఊహించిన దానికంటే దారుణంగా ఉంటుందని హెచ్చరించారు.ఎన్ని చెప్తున్నప్పటికీ కొందరు ఇరాన్ నేతలు తన మాటలు పట్టించుకోకుండా ధైర్యంగా మాట్లాడుతున్నారని ట్రంప్ అన్నారు. కానీ.. భవిష్యత్‌లో ఏం జరుగుతుందో వారికి కూడా తెలియదని రాసుకొచ్చారు. ఇరాన్‌లో ఇప్పటికే చాలామంది ప్రాణాలు కోల్పోయారని.. భారీ విధ్వంసం జరిగిందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ మారణహోమం మరింత దారుణంగా మారడానికి కొంత సమయం పడుతుందని.. పరిస్థితులు చేయి దాటకముందే ఇరాన్ తమతో ఒప్పందం చేసుకోవాలని సూచించారు. తాను చెప్పినట్లు చేస్తే ఇక మరణాలు, విధ్వంసాలు ఉండవన్నారు.ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇరాన్ న్యూక్లియర్ ప్లాంట్, సైనిక స్థావరాలే లక్ష్యంగా టెల్‌అవీవ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇరాన్ పారామిలిటరీ రెవల్యూషనరీ గార్డ్ చీఫ్ హొస్సేన్ సలామీ మృతి చెందారు. ఆ దేశ మిలిటరీ చీఫ్ మహమ్మద్ బాఘేరి కూడా మరణించారు. ఇరాన్ అణు లక్ష్యాలను దెబ్బతీసేందుకు 'ఆపరేషన్ రైజింగ్ లయన్'ను ప్రారంభించామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు.

## ఇరాన్ గుండెలపై కొట్టాము..!

ప్రారంభించినట్లు ప్రకటించారు. ఆ దేశ అణు కార్యక్రమానికి గుండె లాంటి ప్రదేశాన్ని ధ్వంసం చేశామని వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ వీడియో సందేశం విడుదల చేశారు."కొద్దిసేపటి క్రితం ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్'ను ప్రారంభించింది. మా మనుగడను సవాల్ చేసే ఇరాన్ ముప్పును తిప్పికొట్టేందుకే చేపట్టిన సైనిక చర్య ఇది. ముప్పును పూర్తిగా తొలగించేంతవరకు చాలా రోజుల పాటు ఈ ఆపరేషన్ కొనసాగుతుంది. ఇజ్రాయెల్‌ను నాశనం చేస్తామంటూ కొన్ని దశాబ్దాలుగా టెహ్రాన్ బహిరంగంగానే సవాల్ చేస్తోంది. అణ్వాయుధాలను అభివృద్ధి చేసుకునేందుకు ఆ దేశం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇటీవలి కాలంలో ఇరాన్ అధిక మొత్తంలో శుద్ధిచేసిన యురేనియంను ఉత్పత్తి చేసింది. దాంతో 9 అణుబాంబులు తయారు చేయొచ్చు" అని నెతన్యాహు వెల్లడించారు."గత కొన్ని నెలలుగా ఇరాన్ మరింత దూకుడైన చర్యలు తీసుకుంటోంది. ఇప్పుడా దేశాన్ని ఆపకపోతే.. అతి తక్కువ సమయంలోనే అణ్వాయుధాలను తయారు చేస్తుంది. అది ఇజ్రాయెల్‌కు పెను ప్రమాదంగా పరిణమిస్తుంది. నాజీ హోలోకాస్ట్ నుంచి మేం పాఠాలు నేర్చుకున్నాం. మరోసారి మేం బాధితులుగా మిగలాలనుకోవట్లేదు. అందుకే వారి బెదిరింపులకు మేం ప్రతిచర్య చేపట్టాం. ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమానికి గుండె లాంటి ప్రాంతాలపై మేం దెబ్బకొట్టాం. నంతాజ్‌లోని అణు శుద్ధి కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకున్నాం. అణ్వాయుధ అభివృద్ధి కోసం పనిచేస్తున్న అగ్ర శాస్త్రవేత్తలను లక్ష్యంగా చేసుకున్నాం. టెహ్రాన్ బాలిస్టిక్ క్షిపణి ప్రోగ్రామ్‌కు కేంద్రమైన ప్రాంతాన్నీ ధ్వంసం చేశాం" అని ఇజ్రాయెల్ ప్రధాని స్పష్టం చేశారు.

## ఇజ్రాయెల్ దాడులతో మాకు సంబంధం లేదు

మార్కో రూబియో ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.'ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఏకపక్షంగా చర్యలు ప్రారంభించింది. ఈ దాడుల్లో అమెరికా ప్రమేయం లేదు. ఆ ప్రాంతంలోని అమెరికన్ దళాలను రక్షించడం పైనే మా దృష్టి ఉంది. ఈ దాడుల నేపథ్యంలో ఇరాన్‌కు స్పష్టంగా ఒకటి చెప్పాలనుకుంటున్నా. అమెరికా ప్రయోజనాలను గాని, మా సిబ్బందిని గాని లక్ష్యంగా చేసుకోకూడదు' అని రూబియో పేర్కొన్నారు. ఇరాన్‌లోని కెర్మాన్‌షా, లోరెస్థాన్, రాజధాని టెహ్రాన్‌లలోని పలు ప్రాంతాల్లో ఈ దాడులు జరిగినట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఈ దాడుల్లో పలువురు మృతి చెందినట్లు కూడా వెల్లడించింది.

## ఉప్పల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చుదిద్దుతా

చర్లపల్లి : ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ, వీఎన్‌రెడ్డినగర్, సాయికృష్ణ ఎన్‌క్లేవ్, శివసాయినగర్, న్యూవాసవీశివనగర్, వైష్ణవి ఎన్‌క్లేవ్, సోనియాగాంధీనగర్, డీసీ కాలనీ, చర్లపల్లి, బీఎన్‌రెడ్డినగర్ తదితర ప్రాంతాలలో చేపట్టిన అభివృద్ధి పనులను జీహెచ్‌ఎంసీ అధికారులు, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పార్టీలకు అతీతంగా ఉప్పల్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని, ముఖ్యంగా చర్లపల్లి డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని, డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు అదేశాలు జారీ చేశారు. అనంతరం కుషాయిగూడలోని బస్తీ దవాఖానా, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీలు చేసి సమస్యలను పరిశీలించి పిల్లలకు మంచి ఆహారం అందించాలని ఆయన సూచించారు. అదేవిధంగా బస్తీ దవాఖానాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు.

## జూలై నాటికి సర్పంచ్ ఎన్నికలు

ప్రారంభించిన ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించబోతున్నామని, ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుందని చెప్పారు. ఈ ఎన్నికల్లో అన్ని జీపీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని, అందుకోసం పార్టీలో కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమిష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఎన్నికల నిర్వహణ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనతో భేటీ అయిన ఆయా జిల్లాల నేతలకు హింట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. జూలైలో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు అందుకు సిద్ధంగా ఉండాలని సూచించినట్లు ప్రచారం జరుగుతోంది. అందుకు అనుగుణంగా గత వారం నుంచి రాష్ట్ర మంత్రులు సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ఫోకస్ పెట్టారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు తాము పాల్గొంటున్న సమావేశాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల అంశాన్ని పదే పదే ప్రస్తావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించినట్లుగానే లోకల్ బాడీ ఎన్నికల్లోనూ గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. మంత్రుల నోట ఎన్నికల అంశం ప్రస్తావన పెరుగుతుండటంతో ఏ క్షణంలోనేనా నోటిఫికేషన్ రాబోతున్నదనే చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రభుత్వ కసరత్తు సైతం స్పీడప్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అధికారులకు ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం సైతం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తోంది. పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా, సిబ్బంది కొరత లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటోంది.

### 'తప్పుడు వివాదాన్ని సృష్టించిన వారంతా క్షమాపణలు చెప్పాలి'

తాడేపల్లి: సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్ట్‌పై సుప్రీంకోర్ట్ ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మహిళలను కించపరిచారంటూ లేని దానిని ఆపాదిస్తూ కూటమి పార్టీల నేతలు తాము చేసిన బురద రాజకీయంకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో అరాచకం సృష్టించాలనుకుంటే కుదరదనే విధంగా సుప్రీంకోర్ట్ తీర్పు ప్రజాస్వామిక స్ఫూర్తిని నిలబెట్టిందని అన్నారు. ఇంకా ఆమె ఏమన్నారంటే...'ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ, పత్రికాస్వేచ్ఛను పరిరక్షిస్తూ సుప్రీంకోర్ట్ కొమ్మినేని అరెస్ట్‌పై ఇచ్చిన ఉత్తర్వులను ప్రజలు స్వాగతిస్తున్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నిరంకుశంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారు. వారి సొంత రెడ్‌బుక్ రాజ్యాంగాలు చెల్లవు, భారత రాజ్యాంగం ప్రకారమే ఎవరైనా పాలన చేయాలని మరోసారి సుప్రీంకోర్ట్ తన తాజా ఉత్తర్వులతో చెప్పినట్లయ్యింది. ఏపీలో ఏడాది పాలనలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారు. మహిళలకు రాష్ట్రంలో రక్షణ లేదు. అమరావతి పేరుతో పెద్ద ఎత్తున దోపిడీకి తెగబడ్డారు. తన అసమర్థ పాలన నుంచి ప్రజల దృష్టిని మళ్ళించేందుకు సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్, సాక్షి మీడియా కార్యాలయాలపై దాడులతో ఒక అరాచకాన్ని సృష్టించారు. అటువంటి భయానక పరిస్థితుల్లో ప్రజాస్వామిక స్ఫూర్తిని పరిరక్షిస్తూ సుప్రీంకోర్ట్ ఈ రోజు వెలువరించిన తీర్పు చంద్రబాబు అరాచకాలకు గొడ్డలిపెట్టు. గడిచిన మూడు రోజులుగా మహిళలను అవమానించారనే వక్రీకరణలను ఆపాదిస్తూ వైఎస్సార్‌సీపీ, వైఎస్ జగన్, ఆయన సతీమణి భారతమ్మ, సాక్షి మీడియా పైనా, సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావుపైనా చేసిన దుష్ప్రచారం, కూటమి ప్రభుత్వ కుట్రలు సుప్రీంకోర్ట్ ఉత్తర్వులతో మొత్తం దేశమంతా తెలిసింది. ఇటువంటి దుర్మార్గానికి పాల్పడిన వారంతా వైఎస్ జగన్, వైఎస్ భారతమ్మకు క్షమాపణలు చెప్పాలి.

### లోకేశ్ విసిరిన సవాల్ స్వీకరించే ధైర్యం వైకాపాలో ఒక్కరికైనా ఉందా..?

అమరావతి: తల్లికి వందనం పథకం కింద ఒక్క రోజులో విద్యార్థులకు రూ.10 వేల కోట్ల లబ్ధి ఓ రికార్డు అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పాఠశాలలు తెరిచిన రోజే పుస్తకాలు, నాణ్యమైన విద్యా కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు వివరించారు.తల్లులకు చేకూర్చే లబ్ధి చూసి ఓర్వలేకే ఈ పథకంపై వైకాపా విష ప్రచారం చేస్తోందని ఆయన మండిపడ్డారు. లోకేశ్ విసిరిన సవాల్ స్వీకరించే ధైర్యం వైకాపాలో ఒక్కరికైనా ఉందా?అని ప్రశ్నించారు. నిన్నటిదాకా మహిళలను వైకాపా సైకోలు కించపరిచారని.. ఇప్పుడు తల్లులు ఆనందంగా ఉండటం చూసి తట్టుకోలేక పోతున్నారని గొట్టిపాటి విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు, టీచర్ల నియామకంపైనే కూటమి దృష్టి సారించిందని అన్నారు. తల్లికి వందనంలో రూ.13వేలు ఇచ్చి రూ.2వేలు తన ఖాతాల్లో పడ్డాయన్న వైకాపా నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించిన విషయం తెలిసిందే. రూ.2వేలు తన ఖాతాలో పడినట్టు రుజువు చేయాలని.. లేకుంటే క్షమాపణ చెప్పి.. ప్రకటన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యా ప్రమాణాల పెంపే మా లక్ష్యం

రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం రేవంత్ సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంలగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్‌ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు.పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలని, అందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత ఖర్చయినా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు.రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామాలు, పట్టణాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. బోధనా ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను సీఎం అధికారులకు సూచించారు."విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యావ్యవస్థను మార్చాలి. హైస్కూల్ స్థాయి నుంచి విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్తులో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుంది. రాష్ట్రంలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యాశాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకోవాలి. హెచ్‌ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలి. నాణ్యమైన భోజనం, యూనిఫాం, పాఠ్య పుస్తకాలు ఇస్తున్నందున విద్యార్థులు పెద్ద సంఖ్యలో గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారు. డే స్కాలర్లకు కూడా అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలి"అని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, కే.కేశవరావు, సీఎంవో, విద్యా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధించిన ఒక పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది.తొమ్మిదేళ్ల క్రితం గోపన్‌పల్లిలోని వివాదాస్పద భూమిలో ఉన్న సొసైటీ గదిని జేసీబీతో కూల్చివేశారని, కులం పేరుతో దూషించారని రేవంత్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మణ్‌పై పెద్దిరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు.దీనిపై అప్పట్లో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై పెద్దిరాజుకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు తదుపరి విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసింది.

# వైకాపా ఆ వ్యాఖ్యలు విత్‌డ్రా చేసుకోకపోతే న్యాయపోరాటం

నా ఖాతాలో పడినట్టు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి.. ప్రకటన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే వారిపై చట్టప్రకారం ముందుకెళ్తానని తేల్చి చెప్పారు. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.రాష్ట్రంలోని 80శాతం మంది పాఠశాల విద్యార్థులకు కిట్‌లు అందించామని లోకేశ్ తెలిపారు. "స్కూళ్లు తెరిచిన మొదటి రోజే విద్యార్థులకు అందించాం. మిగిలిన 20శాతం మందికి ఈనెల 20వ తేదీ లోపు అందిస్తాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తాం. కొందరి ఖాతాలు యాక్టివ్ లేక నిధులు తిరిగి వచ్చాయి. ఆయా ఖాతాలు యాక్టివ్ చేసుకోవాలని తల్లులను కోరుతున్నాం. ఖాతాలు యాక్టివ్ అయ్యాక తల్లికి వందనం నగదు వేస్తాం. మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించాం. 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్- వన్ టీచర్ మోడల్ తీసుకొచ్చాం. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ అంటే ఏంటో ఏడాదిలో చూపిస్తాం. ప్రభుత్వ పాఠశాలలు అన్నింటికీ ఉచిత కరెంట్ ఇస్తున్నాం. సోమవారం నాటికి ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేస్తాం.మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ బడుల్లో నాణ్యత పెంచాలనేదే మా లక్ష్యం. అంగన్వాడీ పిల్లలకు తల్లికి వందనం వర్తించదు. వైకాపా హయాంలో విద్యాశాఖను నాశనం చేశారు. గతంలో విద్యాశాఖ మంత్రి ఏం చేశారో మాకు తెలియదు. ప్రభుత్వ బడుల్లో ఎంతమంది చదువుతున్నారో తెలుసుకునేందుకు వందరోజులు పట్టింది" అని మంత్రి లోకేశ్ అన్నారు.కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా ప్రారంభించిన తల్లికి వందనం పథకం అమలు తీరుపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు.ఉండవల్లిలోని నివాసంలో జరిగిన ఈ సమీక్షలో విద్యాశాఖ అధికారులతో పాటు ఆర్థికశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇప్పటి వరకు ఎంతమంది లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమయ్యాయో వివరాలను నారా లోకేశ్ అడిగి తెలుసుకున్నారు .అర్హులు ఎంతమంది ఉన్నా వారందరికీ సాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆర్‌బీఐ దగ్గర ఫండ్ క్లియరెన్స్‌లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి నిధుల జమకాని వారికి షెడ్యూల్ ప్రకారం గ్రామ, వార్డు సచివాలయాలు, మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించాలని ఆదేశించారు. తల్లుల బ్యాంక్ అకౌంట్లు ఇన్ యాక్టివ్‌గా ఉన్నవారి విషయంలో యాక్టివ్ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఫోన్ నెంబర్లకు సందేశాలు పంపాలని, వారు యాక్టివ్ చేసుకున్న వెంటనే నిధులు నేరుగా ఖాతాలో జమచేయాలని సూచించారు.ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, తల్లికి వందనం పథకంలో భాగంగా తల్లుల ఖాతాలో రూ.13వేలు జమ చేస్తున్నారు.మిగతా రూ.2వేలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కలెక్టర్ల ఖాతాలో జమ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం పై వైసీపీ నేతలు ఆరోపించారు. రూ.15వేలు తల్లుల అకౌంట్‌లో జమచేయడం లేదని.. మిగిలిన రూ.2వేలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఖాతాలో జమ చేస్తున్నారని ప్రచారం చేస్తున్నారు. దీనిపై మంత్రి లోకేష్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో తల్లికి వందనం పథకంలో రూ.2 వేలు నా అకౌంట్‌లో పడుతున్నాయని ఫేక్ ప్రచారం చేస్తున్నారని మంత్రి లోకేష్ మండిపడ్డారు. ఈ తరుణంలో మీకు 24 గంటలు టైం ఇస్తున్నా.. దమ్ముంటే.. నా ఖాతాలో డబ్బులు పడినట్లు నిరూపించండని మంత్రి లోకేష్ సవాల్ విసిరారు. లేదంటే తప్పు అయిపోయిందని ఆ స్టేట్మెంట్ వెనక్కి తీసుకోండి. లేదంటే, మీపైన న్యాయపోరాటం చేస్తాం. మీ ఫేక్ ప్రచారం పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసత్య ఆరోపణలను గతంలో మాదిరి ఉపేక్షించేది లేదని మంత్రి నారా లోకేష్ తేల్చి చెప్పారు. మంత్రి లోకేష్ మాట్లాడిన వీడియోను తాజాగా టీడీపీ ట్విట్టర్ వేదికగా షేర్ చేసింది.తల్లికి వందనం పథకానికి సంబంధించి గత ప్రభుత్వం ఏ నిబంధనలైతే అమలు చేసిందో, అవే నిబంధనలను తాము కూడా పాటిస్తున్నామని, కాబట్టి ఈ పథకంపై తమను ప్రశ్నించే నైతిక హక్కు వైసీపీ వాళ్లకు లేదని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

# పేర్ని నాని పాపం పండింది.. అవినీతి సొమ్ము కక్కిస్తాం

వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఘాటుగా హెచ్చరించారు. దమ్ముంటే విచారణకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. "గత ఐదేళ్ల పాలనలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి, బందరు నియోజకవర్గాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారు. ఇప్పుడు ఓటమి తర్వాత కూడా బుద్ధి రాలేదు. అరెస్ట్ భయంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో పేర్ని నాని ఒక బ్రోకర్‌లా వ్యవహరించారు" అని కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.

అక్రమాల చిట్టా విప్పుతామన్న మంత్రి!

పేర్ని నాని హయాంలో జరిగిన అక్రమాలను ఒక్కొక్కటిగా ప్రస్తావిస్తూ, వాటిపై త్వరలో పూర్తి ఆధారాలతో ప్రజల ముందుకొస్తామని మంత్రి తెలిపారు.టిడ్కో ఇళ్ల నిర్లక్ష్యం: "పేదలపై నిజంగా ప్రేమ ఉంటే మచిలీపట్నంలో 6,400 టిడ్కో ఇళ్లను ఎందుకు పూర్తిచేసి లబ్ధిదారులకు అందించలేదు? ఐదేళ్లలో వాటిని పట్టించుకోకుండా ఇప్పుడు కబుర్లు చెబుతున్నారు" అని నిలదీశారు.సీఆర్‌జెడ్ భూముల కేటాయింపులు: "2023లో బదిలీ అయిన తహసీల్దార్‌తో 2024లో ఎన్నికల ముందు సీఆర్‌జెడ్ భూముల్లో ఇళ్ల పట్టాలు ఎలా ఇప్పించారు? ఇది చట్టవిరుద్ధమని న్యాయస్థానాలు సైతం తప్పుబట్టాయి" అని కొల్లు రవీంద్ర గుర్తుచేశారు.భూ సేకరణలో అవినీతి: "ఇళ్ల స్థలాల పేరుతో అధిక ధరలకు భూములు కొనుగోలు చేయించి, పేర్ని నాని, ఆయన అనుచరులు కమీషన్లు దండుకున్నారు. మచిలీపట్నం మెడికల్ కాలేజీ భూముల కొనుగోలు వ్యవహారంలో ఏకంగా రూ.8 కోట్ల మేర అవకతవకలు జరిగాయని కాగ్ నివేదిక కూడా స్పష్టం చేసింది. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపిస్తాం" అని హెచ్చరించారు.

బియ్యం కుంభకోణం: "పేదలకు అందాల్సిన 8000 బియ్యం బస్తాలను స్వాహా చేసి, ఇప్పుడు బుకాయించడం సిగ్గుచేటు. దీనిపైనా చర్యలు తప్పవు" అని అన్నారు.

బందరు పోర్టుపై కుట్ర, కమీషన్ల దందా

బందరు పోర్టు విషయంలో పేర్ని నానిపై కొల్లు రవీంద్ర మరింత తీవ్ర ఆరోపణలు చేశారు. "2006లోనే బందరు పోర్టును అమ్మేసేందుకు పేర్ని నాని ప్రయత్నించారు. అప్పుడు ప్రజల పోరాటంతోనే బందరు పోర్టును సాధించుకున్నాం. మరి గత ఐదేళ్లలో ఈ పోర్టును ఎందుకు పూర్తి చేయలేకపోయారు? పోర్టు నిర్మాణ పనులను నత్తనడకన సాగించి, కమీషన్లు దండుకున్నారు. ఇప్పుడు ఓడిపోయాక పోర్టుపై ప్రేమ ఒలకబోస్తున్నారు" అని ఎద్దేవా చేశారు. తమ కూటమి ప్రభుత్వం 2026 నాటికి బందరు పోర్టును పూర్తి చేసి చూపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బందరును పర్యాటక, క్రీడా కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. పోర్టు పూర్తయితే వేలాది మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు."నియోజకవర్గానికి పట్టిన అతిపెద్ద శనిగ్రహం పేర్ని నాని. ఆయన సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లింది. ప్రజలు తిరస్కరించినా ఆయనకు బుద్ధి రాలేదు. తప్పు చేసి ఇతరులపై బురద జల్లే ప్రయత్నం చేయడం సిగ్గుమాలిన చర్య. ఆయన అవినీతి చిట్టాను త్వరలో ప్రజల ముందు ఉంచుతాం. అసెంబ్లీలో కూడా చొక్కా పట్టుకుని నిలదీస్తా," అని కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పు చేసిన వారు ఎంతటివారైనా చట్టం ముందు దోషులుగా నిలబెట్టి, శిక్ష పడేలా చేస్తామని, దోషులు ఎవరైనా కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ తనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని, అవినీతిపరుల భరతం పడతామని అన్నారు.

# నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఈ తీర్పు వజ్రాయుధం లాంటిది

ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో కొమ్మినేనికి ఎటువంటి సంబంధం లేదని కూడా న్యాయస్థానం ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ పరిణామంపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా స్పందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని గారి అరెస్ట్‌ను అక్రమమని సుప్రీంకోర్టు తేల్చింది. వెంటనే విడుదల చేయాలంటూ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. విశ్లేషకుడి వ్యాఖ్యలతో సంబంధం లేదంటూ న్యాయస్థానం స్పష్టంగా పేర్కొంది. వాక్ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం రక్షణపై ఇది గట్టి సందేశం. సాక్షి టీవీపై విషప్రచారం చేసిన పచ్చ మీడియాకు చెంపదెబ్బ వంటిది. రెడ్ బుక్ రాజకీయాలకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఇది వజ్రాయుధంలాంటి తీర్పు" అని రోజా తన ట్వీట్‌లో పేర్కొన్నారు.ఏపీ లో రాజధాని అమరావతి మహిళలపై చేసిన అసభ్య వ్యాఖ్యలపై జర్నలిస్ట్ కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు ఇటీవల అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో సీనియర్ జర్నలిస్టు కొమ్మినేనికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. రాజధాని మహిళలపై అసభ్యకర వ్యాఖ్యల కేసులో ఆయనకు జస్టిస్ పీకే మిశ్రా ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. ఆయనను వెంటనే విడుదల చేయాలని సుప్రీం కోర్టు ఆదేశాలిచ్చింది.ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ అక్రమమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పిందని ఆమె అన్నారు. ఈ క్రమంలో కొమ్మినేని శ్రీనివాసరావును తక్షణమే విడుదల చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని మాజీ మంత్రి రోజా పేర్కొన్నారు.ఈ క్రమంలో సుప్రీంకోర్టు తీర్పు పై రోజా హర్షం వ్యక్తం చేశారు. "ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో కొమ్మినేనికి ఎటువంటి సంబంధం లేదని కూడా న్యాయస్థానం ఈ సందర్భంగా స్పష్టం చేసింది. వాక్ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం రక్షణపై ఇది గట్టి సందేశం. సాక్షి టీవీ పై విష ప్రచారం చేసిన పచ్చ మీడియాకు చెంపదెబ్బ వంటిది. రెడ్ బుక్ రాజకీయాలకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. నిజాయితీపరులైన జర్నలిస్టులకు ఇది వజ్రాయుధం లాంటి తీర్పు" అని మాజీ మంత్రి రోజా ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.వేదికగా పోస్టు పెట్టారు. "ఫార్ములా ఈ కార్ల రేసింగ్ వ్యవహారంలో కేటీఆర్‌కు మరోసారి విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధించే తప్ప మరొకటి కాదు. తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ రెడ్డి దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్నారు అనడానికి కేటీఆర్‌కు ఇచ్చిన తాజా నోటీసులే నిదర్శనం. కాంగ్రెస్‌ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయాలని నిరంతరం ప్రశ్నిస్తున్న కేటీఆర్ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి ఈ నోటీసులు పంపించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలనలో డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేస్తూ బీఆర్‌ఎస్‌ను బద్నామ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదు. రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయి. ఫార్ములా ఈ రేసింగ్‌తో తెలంగాణ ప్రతిష్ట పెరిగింది. పెట్టుబడులు కూడా వచ్చాయి. అది రేవంత్ రెడ్డి ఓర్వలేకపోతున్నారు. 2000లో చంద్రబాబు ఫార్ములా వన్ కోసం కృషిచేసి నిర్వహించలేకపోయాడు. అలాంటిది కేటీఆర్ కృషి వల్ల ఫార్ములా వన్ వంటి ప్రతిష్టాత్మక రేస్‌ను భారతదేశానికి అందులోనూ హైదరాబాద్‌కి తీసుకొచ్చారు.

# సర్పంచ్, ఎంపీటీసీల లిస్టు ఇవ్వండి

తొలుత ఆశావాహులైన కొందరు నేతలకు నామినేటెట్ పోస్టులను పార్టీ కట్టబెట్టింది.కొద్దిరోజుల కిందటే పీసీసీ కార్యవర్గాన్ని అధినాయకత్వం ప్రకటిచింది. కొత్తగా మంత్రివర్గ విస్తరణ చేపట్టి ముగ్గురికి క్యాబినెట్‌లో అవకాశం కల్పించింది. తాజాగా.. తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్?గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టతపై దృష్టి సారించారు. దీంతోనే శుక్రవారం గాంధీ భవన్‌లో డీసీసీ అధ్యక్షులతో పాటు రాష్ట్ర స్థాయి సంస్థాగత నిర్మాణ పరిశీలకులతో జూమ్ మీటింగ్?నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. ఈసందర్భంగా మీనాక్షి నటరాజన్?డీసీసీ అధ్యక్షులు, పరిశీలకుల ద్వారా పలు అభిప్రాయాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే గ్రామ పంచాయతీలతోపాటు ఆ తరువాత వరుసగా మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, కొన్ని మునిసిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. వీటిలో సర్పంచ్‌ల పదవీకాలం 2024 ఫిబ్రవరికే ముగియగా.. అప్పటి నుంచి గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన నడుస్తోందన్న విషయాన్ని మీనాక్షి దృష్టికి తెచ్చారు.అయితే, గ్రామాల్లో పార్టీ పదవులపైనే ఆశలు పెట్టుకున్న నేతలు త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధం అవుతున్నారు. ఇలాంటి తరుణంలో మండల కాంగ్రెస్?పార్టీ నాయకత్వ నియమకాలు చేపడితే ఎలా ఉండనుందని మీనాక్షి డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులను అడిగినట్టు తెలిసింది. ఒకవేళ ఇప్పటికిప్పుడు మండల కాంగ్రెస్?పార్టీ నాయకత్వాన్ని ప్రకటిస్తే.. పదవులు దక్కని వారితో పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదమే ఎక్కువ ఉన్నదని అధినాయకత్వం ఒక ఆలోచనకు వచ్చినట్టు తెలిసింది. ఎందుకంటే.. పదవులు దక్కని వారు వేరేతర పార్టీలో వెళ్లిపోతే.. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్?పార్టీకి ఎదురుదెబ్బ తగిలే అవకాశముందని మీనాక్షి నటరాజన్?భావించినట్టు సమాచారం. దీంతోనే ఆమె మండల కాంగ్రెస్?పార్టీ నాయకత్వం ఇప్పుడు కాకుండా... స్థానిక సంస్థల తర్వాతే చేపట్టడమే బెటర్?అని డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులతో వ్యాఖ్యానించినట్టు తెలిసింది. దీనికి అందరూ ఏకీభవించడంతో మండల కాంగ్రెస్?పార్టీ నియమకాలు జోలికి వెళ్లవదవ్దని డిసైడ్?అయిందని ఆ పార్టీ వర్గీయుల సమాచారం.ఇదిలాఉంటే.. 2017 సంవత్సరం నుంచి కాంగ్రెస్?పార్టీల కొనసాగుతూ సర్పంచ్, ఎంపీటీసీలు గెలిచిన ప్రజాప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థులు జాబితా ఇవ్వాలని డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులను మీనాక్షి నటరాజన్?కోరారు. వాస్తవానికి డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులను ఏర్పాటు చేసిన అధిష్టానం మండల కాంగ్రెస్?పార్టీకి సంబంధించిన ఇదివరకే ఒక్కో మండలం నుంచి నలుగురి చొప్పున పేర్లతో కూడిన జాబితాను సిద్ధం చేశారు. ప్రస్తుతానికి ఇంచార్జి మీనాక్షి నటరాజన్?తీసుకున్న నిర్ణయంతో ఆయా జాబితా కాకుండా సర్పంచ్, ఎంపీటీసీలు గెలిచిన ప్రజాప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థుల పేర్లు త్వరగా పేర్లు అందజేయాలని సూచించినట్లు తెలిసింది.

# దేశం ఆశ్చర్యపోయేలా, మోదీ గర్వించేలా 'యోగాంధ్ర' చరిత్రలో నిలవాలి : ప్రత్తిపాటి

తనకు అప్పగించిన పని చంద్రబాబు సమర్థవంతంగా చేస్తారని మోదీ నమ్మకం

చంద్రబాబు, లోకేశ్ ప్రతిష్ఠ పెరిగితే రాష్ట్రానికే మేలు

తల్లికి వందనంతో చంద్రబాబు చరిత్ర సృష్టించారు.

సూపర్-6 అమలుతో జగన్ అడ్రస్ గల్లంతే









**చిలకలూరిపేట జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** దేశం గర్వించేలా, రాష్ట్ర ప్రతిష్ఠ ఇనుమడించేలా చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ ల పేరు ప్రఖ్యాతులు పెంచేలా జూన్ 21న సాగరతీరాన జరిగే యోగాంధ్ర కార్యక్రమం చరిత్రలో నిలిచిపోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. యోగాంధ్ర నిర్వహణ విజయవంతంపై ఆదివారం ఆయన విశాఖపట్నంలోని గురజాడ కళాపరిషత్, స్థానిక వీ.ఆర్.డీ.ఎం.ఏ కార్యాలయంలో కూటమిపార్టీల శ్రేణులు, డ్వాక్రా, మెప్మా సంఘాల మహిళలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. యోగాంధ్ర బహిరంగ సభా నిర్వహణలో భాగంగా విశాఖపట్నం నార్త్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గా ప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతల నిర్వహణకు ప్రతి ఒక్కరి సహకారం కావాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి కోరారు.

**సూపర్-6 అమలుతో జగన్ అడ్రస్ గల్లంతే...**

తల్లికి వందనం అమలుతో చంద్రబాబు చరిత్ర సృష్టించారని, సూపర్ -6 అమలైతే జగన్ అడ్రస్సే గల్లంతవుతుందని, ప్రభుత్వ పథకాల ఫలాలు అందాక ప్రజలు వైసీపీని పూర్తిగా మర్చిపోతారని ఈ సందర్భంగా ప్రత్తిపాటి పేర్కొన్నారు. కూటమిప్రభుత్వ ఏడాది పాలన ప్రజలకు ఎంతో మేలుచేసిందని, చంద్రబాబు.. పవన్ కల్యాణ్ నాయకత్వం రాష్ట్రానికి ఎలా దోహదపడుతుందో ప్రజలు ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ ప్రతి తల్లి కళ్లల్లో ఆనందం నింపాడని, ప్రతి విద్యార్థి జీవితం నిలబెట్టాడని ప్రత్తిపాటి తెలిపారు. మోదీ భారతీయ యోగాను ప్రపంచానికి పరిచయం చేసి, దేశఖ్యాతిని పెంచారని, యోగా ప్రయోజనాలు, ఫలితాల గురించి అందరూ అవగాహన పెంచుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

**సమర్థవంతంగా నిర్వహిస్తాడని మోదీకి నమ్మకం...**

తనకు అప్పగించిన పని, బాధ్యతల్ని చంద్రబాబు సమర్థవంతంగా నిర్వహిస్తాడనే నమ్మకం ప్రధాని మోదీకి ఉందన్న ప్రత్తిపాటి. ఆ నమ్మకంతోనే అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణ భాధ్యతల్ని మన నాయకుడికి అప్పగించారన్నారు. కేంద్రంలో చంద్రబాబు, లోకేశ్ ప్రతిష్ఠ పెరిగితే, అది రాష్ట్రప్రగతికి ఎంతగానో ఉపకరిస్తుందనే విషయాన్ని అందరూ గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని, నిత్యయోగాతో అనారోగ్యం దరిచేరదని, ఆసుపత్రులు..మందులతో పని ఉండదని ప్రత్తిపాటి చెప్పారు. విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. యోగా అభ్యాసం అనేది చంద్రబాబుకోసమో.. పవన్ కల్యాణ్ కోసమో అని కాకుండా మన ఆరోగ్యం కోసమనే అవగాహన ప్రతిఒక్కరిలో ఉండాలని ప్రత్తిపాటి తెలియచేశారు. సాగర తీరాన సముద్రానికి పోటీకీ మరో జనసముద్రం ప్రధానికి కనిపించాలని, ఏపీ ప్రభుత్వం నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ రికార్డుతో పాటు, మరెన్నో ప్రతిష్ఠాత్మక పురస్కారాలు సాధిస్తుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు. సమీక్ష సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, వీ.ఆర్.డీ.ఎం.ఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు, కార్పొరేటర్లు, మెప్మా, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనంపై వైసీపీవి అసత్య ఆరోపణలు





అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శమని

**జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపట్టానికి పాలాభిషేకం చేసిన విద్యార్థులు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె అది కృష్ణమ్మ ఆధ్వర్యంలో చదువు ఒకటే భవిష్యత్‌ను మారుస్తోందని అన్నారు.విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మెరుగైన విద్యాభోదన అందిస్తున్నా ఆదోని నియోజకవర్గం లోని మండగిరి గ్రామపంచాయతీ నందు టీడీపీ నాయకుడు బాబురావు ఆధ్వర్యంలో నిరువహించారు ఈ కారిక్రమానికి ముఖ్యధితిగా ఆదోని టీడీపీ మాజీ ఇంచార్జి మరియు టీడీపీ రాష్ట్ర కార్యానర్వాహక కార్యదర్శి గుడిసె అది కృష్ణమ్మ పాలుగోన్నారు అనంతరం మాట్టాడుతూ తల్లికి వందనం పథకంపై వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని కృష్ణమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని కూటమి ప్రభుత్వంలో అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థికి రూ. 15వేలు అందిస్తున్నామని తెలిపారు. ఏపీవ్యాప్తంగా తల్లికి వందనం పథకాన్ని 65లక్షల మందికి కూటమి ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు. అనంతరం తల్లికి వందనం పథకాన్ని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నామని కృష్ణమ్మ స్పష్టం చేశారు చదువు ఒకటే భవిష్యత్‌ను మారుస్తుందని అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శమని ఉద్ఘాటించారు. విద్యార్థులకు సిలబస్‌లో అనేక మార్పులు చేస్తున్నామని అన్నారు. విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మెరుగైన విద్యాభోదన అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్‌కు తమ ప్రభుత్వం మంచి బాటలు వేస్తోందని చెప్పుకొచ్చారు. గత జగన్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామన్నారు కానీ...ఒకరికే ఇచ్చారని అన్నారు వైసీపీ చేస్తున్న ఆరోపణలను ప్రజలు అర్థం చేసుకోవాలని కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు దారుణంగా ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తల్లితండ్రులు తమ పిల్లలను మంచిగా చదివించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పిల్లలకు సైతం మంచి విద్య అవసరమని అన్నారు. తల్లికి వందనం పథకం అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం విద్యను పూర్తిగా విస్మరించిందని విమర్శలు చేశారు. గత ప్రభుత్వం కేవలం సంక్షేమంపై మాత్రమే దృష్టి పెట్టిందని.. అభివృద్ధిని విస్మరించిందని ఆమె ఆరోపించారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు వడ్డెమన్ గోపాల్ లక్షికాంత్ రెడ్డి సాదిక్ వాలి చిరంజీవి విజయ్ దేవేంద్ర భాస్కర్ నరసింహ చిట్టి లక్ష్మి నారాయణ కుప్పగల్ హనుమంతు నాగరాజు అంజి కపటి జగదీష్ నేయులు టీడీపీ నాయకులు పాలుగోన్నారు

# బొద్దాం - కళ్లెంపూడి రోడ్డును తక్షణమే నిర్మించాలి

ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆందోళన.



**వేపాడ జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని బొద్దాం నుండి కల్లెంపూడి వెళ్లే రహదారిలో రోడ్డు సౌకర్యం సరిగ్గా లేక గుంతల మయం అవ్వడంతో 10 ఏళ్లుగా కష్టాలు పడుతున్న జిల్లా అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు గానిస్పందించకపోవడం,దారుణమంటూ ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ ఆధ్వర్యంలో రోడ్డుపై ఉన్న ముడుకుల లోతు నీటిలో గ్రామస్తులు దుకాణదారులు, బొద్దాం ఒబలయ్యపాలెం, ముకుందపురం, కళ్ళెంపూడి గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు రోడ్డుపై ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా జగన్ మాట్లాడుతూ సాధారణ ప్రజలకు అవసరం ఉన్నా లేక పోయిన గ్రీన్ ఫీల్డ్ హైవే, ఇతర హైవేల పేరుతో నియోజవర్గాన్ని ఉక్కురిబిక్కిరి చేస్తున్న అధికారులు బొద్దాం కళ్ళెంపూడి రోడ్డును పట్టించుకోకపోవడంవిచారకరమన్నారు. గత పదేళ్లుగా ఆ రోడ్డుపై వెళ్లాలంటేనే నరకయాతన పడుతున్నామని, అలాగే బొద్దాం నుంచి కాకులపాలెం వెళ్లే రహదారిలో ఉన్న రోడ్డుకి డ్రైనేజీ సిస్టం లేక రోడ్డుపైనే నీరు ఉండడం ఎప్పుడో వేసిన తార్రోడు మొత్తం పాడైపోవడంతో ఆ రోడ్డుపై వెళ్లే గ్రామాలే కాకుండా, ఆ రోడ్డువైపే మొత్తం దుకాణాలు ఉండడం, విద్యార్థులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో పాలించిన ప్రభుత్వాలు గానీ, కూటమి ప్రభుత్వం గానీ ఆ రోడ్డుపై దృష్టి పెట్టకపోవడం బాదాకరణమన్నారు. ఈ విషయంపై వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులు ఎంపీ,ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్లు కలుగజేసుకొని నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలన్నారు. నెల రోజుల్లో రోడ్డు పనులు పూర్తి చేయకపోతే మూడు పంచాయతీల ప్రజలు యువకులతో బొద్దాం నడిబొడ్డులో నిరాహార దీక్షకు దిగుతామన్నారు. అలాగే ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం గావ్యవహరిస్తున్న ట్లుకనిపిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకుడు చలుమూరు శ్యామ్, పచ్చిపులుసు నగేష్,సాయిరాం,బొద్దాం యువకులు, విద్యార్థులు దుకాణదారులు, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# విద్యా రంగ, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలి...

ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వలి ఉల్లా ఖాద్రి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా అఖిల భారత విద్యార్థి సమైక్య ఏ ఐ వై ఎఫ్ , ఆధ్వర్యం లో విద్యారంగ సమస్యలు నిరుద్యోగ సమస్యలు. కగార్ ఆపరేషన్ ఆపాలని. స్థానిక కార్యాలయంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. ఎస్ డి. వలి ఉల్లా ఖాద్రి ఆదివారం అన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ. కేంద్రంలో రాష్ట్రంలో నిరుద్యో సమస్య పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వము సంవత్సరానికి కోటి ఉద్యోగాలని ఇప్పటికీ భర్తీ చేయలేని పరిస్థితి అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వము కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రాజ్ యువ వికాస్ పథకము పేరిట 16 లక్షల యువకులకు నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని చిన్నచిన్న వ్యాపారస్తు లు చేసుకోవచ్చని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం జరిగింది. బ్యాంక్ అధికారులు , రాష్ట్ర ప్రభుత్వం గానీ ఇప్పటికీ స్పందించడం లేదన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో కామారెడ్డి జిల్లాలో విద్యను నారాయణ చైతన్య విద్యాసంస్థలు గుర్తింపు లేని విద్యాసంస్థలు విచ్చలవిడిగా అనుమతి లేకుండా డబ్బులే ధ్యేయంగా లక్షల రూపాయలు డొనేషన్ల పేరుతో బుక్స్ పేరుతో వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో గుర్తింపు లేని పాఠశాలలు పుట్టగొడుగుల పుట్టుకస్తున్నయని కామారెడ్డి డీఈఓ కార్పొరేట్ విద్యా సంస్థలకు అధిపతిగా ఎంఈఓ లు ప్రిన్సిపల్ గా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా కామారెడ్డి జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్న వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గుర్తింపు లేని పాఠశాలలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూలు విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా డి ఈ ఓకి చిత్తశుద్ధి ఉంటే జిల్లాలో ప్రభుత్వ పాఠశాలను ఎందుకు మెరుగుపరచడం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు ఉంటే టీచర్ లేకుండా నాణ్యతలేని ఆహారమందించడం అదేవిధంగా సరైన సమయానికి టీచర్లు రాకపోవడం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వసతులు కరవడం ఒక వైపు కార్పోరేట్ శక్తులు విద్యాసంస్థలు జిల్లాలో డివిజన్లో అనుమతి లేకుండా పునుకుంటే జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలను కళాశాలలో మెరుగుపరచాలని పుస్తకాలు ఇవ్వాలని నిర్మాణంలో లేని పాఠశాలలను నిర్మించాలని శిధిల వ్యవస్థలో ఉన్న పాఠశాలలను మరమ్మత్తులు కొనసాగించాలని ఆయన అన్నారు అంతే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చిట్టీల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్ధారిస్తున్నారని ఆరోపించారు. రియల్ ఎస్టేట్, చిట్టిల వ్యాపారం చేస్తున్న ఉపాధ్యాయులపై జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలని ఆయన అన్నారు. చదువుతున్న బడుగు బలహీన వర్గానికి చెందిన నిరుపేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారిందని అన్నారు. గొప్పలు తిప్పలు చెప్పుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నారాయణ చైతన్య విద్యాసంస్థలను రాష్ట్రంలో జిల్లాలలో తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కగారు పేరుతో ఆదివాసులను సామాన్య ప్రజలను చత్తీస్గడ్ ఇతర రాష్ట్రంలో తెలంగాణ ఎన్కౌంటర్లు పేరుతో దేశద్రోహంతో సమానంగా చేయడం సరైంది కాదని వారితో చర్చలు జరపాలని అన్నారు. చర్చలు జరపకుండా అంబానీ, ఆదాని బడా కార్పొరేట్ కంపెనీలకు అమ్ముడుపోయిందని బిజెపి ప్రభుత్వం అని టెర్రరిస్టులు ఉన్న జంకాశ్మీర్ లాంటి అనేక ఉగ్రవాదులను చంపలేక సంపద కోసం కార్పొరేట్ శక్తుల కోసం సొంత బిడ్డలని అభివృద్ధి పేరుతో చంపడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వము మోడీ అమిత్ షా అమెరికాకు దత్తపుత్రులుగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ . డి. వలి ఉల్లా ఖాద్రి ఏఐవైఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ ఎం ప్రవీణ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఏఐఎస్ఎఫ్. ఏఐవై ఎఫ్. ఎల్. దశరథ్ మరియు ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం




**గొలుగొండ జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం గ్రామ పంచాయతీలో ఆదివారం టిడిపి కార్యకర్తలు "తల్లికి వందనం" కార్యక్రమ విజయాన్ని పురస్కరించుకొని ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జలమూరి రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెల్లపు కొండలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముగ్గురు పిల్లలు ఉన్న నక్క లక్ష్మి మాట్లాడుతూ %-% "గత ప్రభుత్వంలో ఒక్కరికి మాత్రమే అమౌంట్ వచ్చేది. ఇప్పుడైతే నా ముగ్గురు పిల్లల పేర్లకు డబ్బులు వచ్చాయి. ఇది మా కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతోంది" అని పేర్కొన్నారు. అదే విధంగా మరికొందరు మహిళలు కూడా తమ పిల్లల సంఖ్యకు అనుగుణంగా మొత్తాలూ అకౌంట్లలో జమ అయినట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బెల్లపు కొండలరావు మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను శ్రద్ధగా నెరవేర్చుతూ ముందుకు సాగుతోంది. విద్యార్థుల అకౌంట్లలో నేరుగా డబ్బులు జమ కావడం 'తల్లికి వందనం' హామీకి నిదర్శనం" అని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రుషికొండ వెంకటేశ్వర స్వామి ఆలయంలో యోగాంధ్ర





**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** అనునిత్యం యోగ సాధన తో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చునని టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ చల్లా సత్యనారాయణ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2025 యోగాంధ్ర సందర్భంగా ఋషికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో హెచ్డిపిపి ప్రతినిధులు, జిల్లా ధార్మిక కమిటీ సభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు, సిబ్బంది,శ్రీవారి భక్తులు, స్థానిక సనాతన యోగా సత్సంగ సభ్యులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు పాల్గొని యోగాసనాలు వేశారు. యోగా గురువు అతి ముఖ్యమైన యోగాసనాలు వేయిస్తూ వాటి ప్రాముఖ్యతను వివరించారు. యోగ వల్ల కలిగే ప్రయోజనాలు యోగాసనాల ప్రాముఖ్యతను విపులంగా వివరించారు. ప్రతి ఒక్కరూ యోగాను దినచర్య గా పాటించాలని సూచించారు. ప్రధాని మోదీ ప్రత్యేక చొరవతో యోగాకు అంతర్జాతీయ ఖ్యాతి గుర్తింపు లభించాయని పేర్కొన్నారు. అప్పటినుండే జూన్ 21న ప్రతి ఏడాది ప్రపంచ యోగ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ స్థానిక అన్నదాత శ్రీ హిమాంసు ప్రసాద్ అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు.

## భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్ల అన్నప్రసాద వితరణకు విరాళం



**శ్రీశైలం జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద వితరణ విరాళం గా రూ. 1,01,000/-లను శ్రీ యం. ఆదిత్య ప్రగడ, ఒంగోలు వారు విరాళాన్ని అందజేశారు. పర్యవేక్షకులు యం. రవికుమార్ కుఅందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి

## సంధిపూడి వేణుగోపాలునికి ఆషాఢంలో లక్షతులసీపూజ



**ఆలమూరు, జూన్ 15 (అఖండ భూమి న్యూస్):**సుమారు 200 సంవత్సరాల పురాతనమైన సంధిపూడి శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి వారికి జూలై 21వ తేదీ ఆషాఢ బహుళ ఏకాదశినాడు లక్ష తులసీపూజ, శాంతి కళ్యాణం నిర్వహించడానికి దైవజ్ఞులు నిర్ణయించినట్లు ఆలయ ఈవో ఎమ్మెస్సార్ కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## హాజీపూర్ తండా ఆలయంలో చోరీ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆలయంలో గుర్తుతెలియని దుండగులు చొరబడి చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని హాజీపూర్ తాండలోని జగదాంబ మాత, సేవాలాల్ ఆలయంలో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. తాండ వాసులు తెలిపిన వివరాల ప్రకారం... హాజీపూర్ తాండలో ఉన్న జగదాంబ మాత, సేవాలాల్ ఆలయంలో పూజారి దుప్య నాయక్ రోజువారి లాగే పూజలు నిర్వహించి అనంతరం అలయానికి తాళం వేసి వెళ్లారు. కాగా అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు ఆలయంలో ఉన్న హుండీ గొలుసుతో వేసిన తాళాన్ని విరగొట్టి ఆలయంలోకి చొరబడి సూమారు రూ.30వేలు నగదును అపహరించారు. ఆదివారం ఉదయం ఆలయ పూజారి దుప్య నాయక్ వచ్చి చూడగా ఆలయంలో ఉన్న కనిపించకపోవడంతో తాండ వాసులు సమాచారం ఇచ్చారు. అనుమానం వచ్చి ఆలయంలో చుట్టూ పక్కల చూడగా ఆలయం పక్కన తాళాలు పగలగొట్టి ఉండడంతో అందులో నగదు కనిపించలేదు. దీంతో ఆలయంలో చోరీ జరిగిందని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు పోలీసులు క్లూస్ టీంకు సమాచారం ఇచ్చారు.

## లాడ్జిని ప్రారంభించిన కాసుల బాల్ రాజు !



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలో కే.టీ.లాడ్జింగ్, బోర్డింగ్,బాంకెట్ హాల్ ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసులబాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబాన్సువాడమునిసిపాలిటీగారూపొందినతర్వాత బాన్సువాడ శరవేగంతో అభివృద్ధి చెందుతుందిఅన్నారు. ఈ క్రమంలో ,పట్టణంలో ప్రజలకు కావలిసిన అవసరాలను గుర్తించి ,వ్యాపారస్తులకు,పర్యాటకులకు అనుగుణంగా,వారికి కావల్సిన సౌకర్యాల కల్పనకు, ప్రజల సౌకర్యార్థం మరో లాడ్జింగ్ అందుబాటులోకివచ్చిందన్నారు.దామరంచ గ్రామానికి చెందిన ఖాజామియ్యా ( బాంబే వాలా) కే.టీ.లాడ్జింగ్ ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అథర్ పఠాన్, లాయర్ , దామరాంచ మాజీ సర్పంచ్ బీర్కూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయిని శంకర్, బీర్కూర్ మాజీ ఏం పీ పీ విజయ్ ప్రకాష్,కాంగ్రెస్ నాయకులు లాడేగాం గంగాధర్, నాగుల్ గామ శ్రీను, దామరంచ సహకారసంఘంఅధ్యక్షులు,నిజామాబాద్ డీ సీసీబీడైరెక్టర్ కమలాకర్ రెడ్డి, నబీ సాబ్ , దూదు భాయ్,రబ్బానీ, సామాజిక ఆశయ సాధన సేవా సంఘం వ్యవస్థాపక సంఘం అధ్యక్షులు సందుల గంగారం తదితరులు పాల్గొన్నారు.

## కాలువ మరమ్మత్తు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం పెద్ద ఎడిగి గ్రామంలోని పెద్ద చెరువు ప్రధాన కాలువ మరమ్మత్తు పనులను ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆదివారం పరిశీలించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పెద్ద చెరువు కాలువ పూడిక కంప చెట్లతో నిండుకుంది. దాదాపు 20 ఏళ్ల నుండి పడావుపడ్డ ఈ కాలువను పట్టించుకునే నాయకుడు లేక పంట పొలాలకు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసు కొని పరిశీలించారు. తోట లక్ష్మీ కాంతారావు ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం ఈ సమస్య తన దృష్టికి రావడంతో వెంటనే కాలువ మరమ్మత్తు పనులు చేపట్టారు. అందులో భాగంగా కాలువ పనులను పరిశీలించారు.. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. పనులు పూర్తయితే చెరువు ఆయకట్టు కింద సుమారు 600 ఎకరాల పంట పొలాలు సస్యశ్యామలం అవుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## సురేష్ ను పరామర్శించిన ముదిరాజ్ ముద్దుబిడ్డ లు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మోర్తాడ్ మండల కేంద్రంలో ముదిరాజ్ రొయ్యల సురేష్ పై గురువారం రాత్రి అకారణంగా ముస్లిం లు అతి కిరాతకంగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన సురేష్ ను ఆదివారం ముదిరాజ్ ముద్దుబిడ్డలు మన మహాసభ నిజామాబాద్ అధ్యక్షుడు మందుల బాలు, కార్యదర్శి మందుల పోశెట్టి, సైదు రమేష్, మిత్రులు ఆకుల శ్రీనివాస్, లింగం లు ఆదివారం సురేష్ చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి, అండగా మేమున్నామని భరోసా కల్పించి, ఆయన కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు.

## కామారెడ్డి నియోజకవర్గంలో పలు ఆలయాల్లో పూజలు చేసిన ఎమ్మెల్యే కాటిపల్లి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి నియోజకవర్గం లోని పలు మండలాల్లో ఆలయాలు పూజలు నిర్వహించి, కమ్యూనిటీ హాల్ ను ఆదివారం ప్రారంభించారు. పొందుర్తిలో గౌడ సంఘం ఆహ్వానం మేరకు రేణుక ఎల్లమ్మ ఆలయం, అదే గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆహ్వానం మేరకు ఆలయంలో పూజలు నిర్వహించి ముదిరాజ్ కళ్యాణ మండపాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. పొందుర్తి హనుమాన్ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొని, రాజంపేట మండలం తలమడ్ల గ్రామ రజక సంఘం ఆహ్వానం మేరకు మడివేలు మాచయ్య స్వామి, కళ్యాణ మహోత్సవం సందర్భంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులతో పాటు ఆయా గ్రామాల ప్రజలు భక్తులు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని సన్మానించిన డాక్టర్ బాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకమైన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ని ఈ రోజు వారి కార్యాలయంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు సన్మానించడం జరిగింది. పేదప్రజల సమస్యలను పరిష్కరించడానికి ముందుకు రావాలని కామారెడ్డి అభివృద్ధికి కావాల్సిన నిధుల మంజూరుకు కావలసిన చర్యలను తీసుకోవాలని కోరడం జరిగింది,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అందుకోవాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రం చంద్రశేఖర్, కిరణ్ కుమార్,రాజు,రంగ రమేష్ గౌడ్ ను పాల్గొనడం జరిగింది.

## దోమకొండ గడికోట ఆధ్వర్యంలో సమూహిక అక్షరాభ్యాస మహోత్సవం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** దోమకొండ మండల కేంద్రంలో సామూహిక అక్షరభ్యాస మహోత్సవం కార్యక్రమం ను గడికోట వారసుడు కామినేని అనిల్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గడికోటలో సరస్వతి దేవి పూజ నిర్వహించి 170 చిన్నారులకు అక్షరభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమానికి గడి కోట వారసుడు కామినేని అనిల్, రాజేశ్వరరావు, 2025 సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులకు మొదటి నగదు ప్రోత్సాహకాలు అందించారు. మొదటి బహుమతి నవదీప్ 25000, ద్వితీయ సన్నీహితకు 20000 రూపాయలు, తృతీయ స్థానంలో 18 వేల రూపాయలు, పదిహేను వేల రూపాయల చొప్పున స్కాలర్షిప్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుమల గౌడ్, నల్లపు శ్రీనివాస్, నాగరాజ్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ట్రస్ట్ మేనేజర్ బాబ్జి, దోమకొండ రాష్ట్ర ప్రతినిధులు గణేష్ యాదవ్, రాజశేఖర్, ఆనంద్, వెంకటలక్ష్మి, కల్పన పాల్గొన్నారు.

## పోచమ్మ అమ్మవారి కి బోనాలు సమర్పించిన గొట్టిముక్కుల గ్రామస్తులు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని గొట్టుముక్కల గ్రామంలో ఆదివారం పోచమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్లకు భక్తులు బోనాలు సమర్పించారు. గత సంవత్సరం గ్రామానికి చెందిన ముదాం గంగరాజు గాయత్రి, శ్రీనివాస్ హరితలు పోచమ్మ ఆలయ పున:ర్మాణం కార్యక్రమానికి దాతలుగా నిలిచారు. కాగా ఆలయంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు గంగరాజు శ్రీనివాసులు మాట్లాడుతూ పోచమ్మ ముత్యాలమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన పక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

### 22 ఏళ్ల తర్వాత ఘనమైన వసంతోత్సవం.






**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** ఘనంగా (2002-2003) పదోవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం. భీంగల్ మండల్ పల్లికొండ గ్రామంలో 2002 2003 సంవత్సరంలో చదువుకున్న పదో తరగతి విద్యార్థులు ఈరోజు పల్లికొండ గ్రామ పాఠశాలలో వచ్చి అప్పటి జ్ఞాపకాలని గుర్తు చేసుకుని మాట్లాడుకున్నారు భీమ్‌గల్ మండలంలోని పల్లికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (2002-2003)పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం చదువుకున్న పాఠశాలలో వేదిక చేసుకొని 22 ఏళ్ల తర్వాత కుటుంబ సభ్యుల తోసహా ఆత్మీయంగా కలుసుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. తదనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు విద్యను బోధించిన ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు,ఉపాధ్యాయులు రాజేందర్, బాలరాజ్, ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభాకర్, శంకర్, సదానందం, గట్టు ఈశ్వర్, కృష్ణ, శ్రీనివాస్, శేఖర్, గంగాధర్ పీఈటి లకు ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయులు మాట్లాడుతూ. 22 సంవత్సరాలు తర్వాత కూడా మమ్మల్ని మర్చిపోకుండా గుర్తుంచుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సమాజంలో ఎప్పటికీ విద్యను బోధించిన ఉపాధ్యాయులను మరవకుండా ఇలాగే గుర్తుంచుకోవాలని అన్నారు. గురు శిష్య బంధం కుటుంబ బంధం కన్నా మహోన్నతమైనది అన్నారు. విద్యార్థులు ప్రణాళికతో ముందుకు సాగి సాహిత్య, సాంస్కృతిక, సాంఘిక, రాజకీయ,గల్ఫ్ దేశాలకు వెళ్లి ఉద్యోగాలు చేస్తూ,వ్యాపారం, సామాజిక సేవ,సకల రంగాలలో సేవ చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగులుగా రాణించి, కష్టాల్లో ఆపద్బాంధవులుగా నిలవాలని కాంక్షించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలిసి బాల సంస్కృతి లో గుర్తు చేసుకున్నారు. సాయంత్రం వరకు కలిసిమెలిసి డ్యాన్స్ చేస్తూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సయ్యద్ అజారుద్దీన్, దేవన్ పల్లి సుమన్,గోలి శ్రీకాంత్, సదా,ప్రతాప్, కేటీష్ణ,సురేష్, శివనంద్, నరేష్, గంగ ప్రసాద్, సంతోష్,రాజేశ్వర్, ప్రమోద్, గణేష్ జనార్దన్,గంగ ప్రసాద్, రజిత, స్వప్న సునీత, గంగజామున, గంగ శారదా, విద్యార్థినిలు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మురళీ కృష్ణ దేవాలయం శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్యభామ సహితం మురళీకృష్ణ స్వామి వారి దశమ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్





**హైదరాబాద్ జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** రామచంద్రపురం, బిహెచ్ఇఎల్ బిహెచ్ఇఎల్ టెంపుల్ కాంప్లెక్స్ స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర జేష్ట మాసం బహుళ పాడ్యమి గురువారం జూన్ 12వ తేదీ నుండి ఆదివారం జూన్ 15వ తేదీ వరకు శ్రీశ్రీశ్రీ మురళీకృష్ణ దేవాలయంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ సహిత శ్రీ మురళీకృష్ణ స్వామి వారి దశమ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు.వసుదేవసుతం దేవం కంసచాణూర మర్దనం దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్".ఈ కార్యక్రమంలో మూలవిరాట్టుకు పంచామృతాభిషేకం, రుక్మిణి సత్యభామ అమ్మవార్లకు విశేష పూజ, శ్రీ మహాలక్ష్మి హోమము సుదర్శన హోమం, మంగళ శాసనం తీర్థ ప్రసాద గోష్టి మరియు శ్రీ శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మురళీ కృష్ణ స్వామి వారి కళ్యాణం గరుడోత్సవం మంగళ శాసనం తీర్థప్రసాదం గోష్టి తదితర కార్యక్రమాలు ఆధ్యాత్మికయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర భేరి రామచందర్ యాదవ్ గారు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్యభామ సహిత శ్రీ మురళీకృష్ణ స్వామి వారి కళ్యాణం చూడటానికి రెండు కళ్ళు చాలు లేదని అన్నారు. అద్వితీయమైన ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. శ్రీకృష్ణుని ఆధ్యాత్మిక ధ్యానంలో ఉంటే ధర్మం వెంట పయనిస్తామని అన్నారు. శ్రీకృష్ణుడు ఎల్లవేళలా ధర్మపక్షాన నిలబడ్డాడని అలాగే ఆ పరమాత్ముని ఆదర్శంగా తీసుకొని అందరూ ధర్మ మార్గాన పయనించాలన్నారు. వారు ఉపదేశించిన గీతోపదేశాన్ని దేశ ప్రజలందరూ పాటించాలని ఆయన మార్గంలో నడిస్తే దేశ చరిత్ర మారిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వారి కళ్యాణం కన్నులకు కమనీయమని వీనులకు విందని అన్నారు. అద్భుతమైన ఆ మనోహర రూపం చూడగానే ముగ్ధ మనోహర్లైపోతారని అన్నారు. స్వామివారిని ఎంత దర్శించుకున్న ఇంకా ఇంకా దర్శించుకోవాలని మనసులో తపనగా ఉందని అన్నారు. జై శ్రీకృష్ణ జై శ్రీ మాధవని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు.ఈ కార్యక్రమంలో గోకుల్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు నేర్సు శ్రీధర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, గోశాల దాత కావాటి చంద్రశేఖర్ యాదవ్, కాబట్టి వినయ్ కుమార్ యాదవ్ కుటుంబ సభ్యులు, భేరి శ్రీనివాస్ యాదవ్, చంద్రశేఖర్ యాదవ్ సుబ్బయ్య యాదవ్, గంగరాజు యాదవ్, వెంకట్ రాజు యాదవ్, సిరి క్యాటరింగ్ 919704361766 ప్రొప్రైటర్ ప్రసాద్ యాదవ్ , ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# నీపై డిజిపి కి ఫిర్యాదు చేస్తా..

-40 మంది ముస్లింలు దాడి చేస్తే..
ఆరుగురిపై కేసు చేస్తావా..
-గ్రామస్తులు ర్యాలీ తీస్తే కేసులు పెడతానని బెదిరించావట..
-శాంతియుతంగా ర్యాలీ తీస్తే తప్పేంటి..
-పదివేల మందిని తీసుకొచ్చి ర్యాలీ తీస్తా ఏం చేస్తావ్..
-మోర్తాడ్ బాధితుడు సురేష్ ను పరామర్శించిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గురువారం రొయ్యల సురేష్ పై 40 మంది ముస్లింలు దాడి చేసిన ఘటనలో గాయపడ్డ రొయ్యల సురేష్ ను చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి ఆదివారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పరామర్శించారు. దాడి జరిగిన వివరాలను బాధితుడు సురేష్, భార్య సౌమ్యను అడిగి తెలుసుకున్నారు. 40 మంది ముస్లింలు కొట్టారని బాధితుడు సురేష్ ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం మోర్తాడ్ ఎస్సై తో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడుతూ 40 మంది ముస్లింలు దాడి చేస్తే ఆరుగురు పై మాత్రమే ఎలా చేశావు, మిగతా వారిపై కేసులు ఎందుకు పెట్టలేదు. సురేష్ కు మద్దతుగా గ్రామస్తులు భరోసా ర్యాలీ తీస్తామంటే కేసులు పెడతానని బెదిరించావట, శాంతియుతంగా ర్యాలీ తీస్తే తప్పేంటి, హిందువులు ఇలాగే తన్నులు తింటూ ఉండాల్నా, పదివేల మందిని తీసుకొచ్చి ర్యాలీ తీస్తా ఏం చేస్తావ్, ఈ దేశంలో హిందువులు బతికే స్వేచ్ఛ లేదా, హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నావు, నీపై డిజిపి కి ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి హెచ్చరించారు.





### ఎమ్మెల్యే మాటలను రికార్డింగ్ చేసిన ఎస్సై..

మోర్తాడ్ ఎస్సైతో ఫోనులో మాట్లాడిన మాటలను రికార్డు చేస్తున్నట్టు ఫోను చెప్పగానే, రికార్డు చెయ్యి నేనేమీ తప్పుగా మాట్లాడడం లేదు. నేను సీ పీ తో మాట్లాడతా, నీపై యాక్షన్ తీసుకునే విధంగా చేస్తానని ఎమ్మెల్యే ఎస్సైతో అన్నారు.

## పదవ తరగతి టాపర్లకు దోమకొండ గడికోట ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రోత్సాహ బహుమతులు అందజేత...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో దోమకొండ గడికోట ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతి ఇద్దరు కాపర్లకు ప్రోత్సాహక బహుమతులను దోమకొండ గడికోట వారసుడు కామినేని అనిల్ చేతుల మీదుగా అందజేశారు. ఆదివారం దోమకొండ గడికోట లో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచి టాపర్గా నిలిచిన బాలికల జిల్లా పరిషత్ పాఠశాల సిహెచ్ సంచిత 600 మార్కులకు గాను 560 మార్కులతో, ద్వితీయ స్థానంలో యూ రేవతి 600 మార్కులకు గాను 559 మార్కులు సాధించి కాపాడుగా నిలిచిన బాలిక విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దోమకొండ ట్రస్ట్ ప్రతినిధులు బాబ్జి, గణేష్ లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమ్మఒడి అన్నదాన కార్యక్రమానికి 330 వారాలు







**బెల్లంపల్లి జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా,బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్ అలాగే టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమము విజయవంతంగా నిర్వహించడం జరిగింది. బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 2020 లో ప్రారంభించబడి దానికి కొనసాగింపుగా ఆదివారం బెల్లంపల్లి పట్టణంలో ఎందరో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 330వ వారాలు నిర్వీరామంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈరోజు దాతలు పేరు చెప్పుకోని (గుప్త దాత) పూర్తి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు,దినసరి అడ్డ కూలీలకు,బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ... అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 330వ వారల పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం ఎంతగానో సంతోషాన్నిచ్చిందన్నారు.ఈ కార్యక్రమం లో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య,గన్నెవరం తిరుమల చారి,మాటూరి వర ప్రసాద్,ఎండీ. ఏజాజ్,ఎండీ యుసుఫ్,చెందుపట్ల లింగమూర్తి,పోతుగంటి భరత్ రుషి,చింతకుంట్ల రాజేందర్,కామేర శివ, పాల్గొన్నారు...

## బీరప్ప ఆలయ ఉత్సవాలకు హాజరైన కామారెడ్డి ఎమ్మెల్యే

### కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి.





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామ బీరప్ప ఆలయంకు కురుమ సంఘం ఆహ్వానం మేరకు ఆదివారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి హాజరైనారు. గ్రామంలో బీరప్ప ఆలయ అభివృద్ధికి కృషిచేసిన కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణ రెడ్డి ఆహ్వానం మేరకు ఆలయంలో పూజలు నిర్వహించారు. కురుమ సంఘం వారు ఎమ్మెల్యేను శాలువా తో ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులతో పాటు, ఉగ్రవాయి కురుమ సంఘం సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల చివరిలోగా ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలు..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా ఎన్నికలు జరగకుండా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్న స్థానిక సంస్థలుకు పూర్తిస్థాయిలో ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం కోసం ఈనెల చివరిలోగా స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ముందస్తుగా ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించడానికి షెడ్యూల్ ఖరారు చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడానికి 16న రాష్ట్ర మంత్రివర్గంతో చర్చించి ఎన్నికల తేదీపై పూర్తిస్థాయిలో ఖరారు చేయనున్నట్లు తెలిపారు. మొదటి సారిగా ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించి, జులై 20 లోపు సర్పంచ్ ఎన్నికలపై పూర్తిస్థాయిలో స్పష్టత ఇచ్చే విధంగా మంత్రివర్గం సీఎంతో చర్చల అనంతరం తేదీలు ఖరారు చేయనున్నట్లు తెలిపారు. జూలై 20 లోగా జడ్పీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. జులై, ఆగస్ట్ ఆఖరిలోగా మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు పూర్తిచేసేందుకు సన్నహాలు చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై పూర్తిస్థాయిలో చర్చల అనంతరం అధికారిక ప్రకటన విడుదల చేయనున్నట్లు సమాచారం. మొత్తానికి ఆగస్టు 15 లోపు స్థానిక సంస్థలలో నూతన ప్రజాప్రతినిధులతో త్రివర్ణ పథకం ఎగురవేసే విధంగా రాష్ట్ర సర్కార్ దృష్టి సారించినట్లు సమాచారం.

# నకిలీ రిపోర్టర్లదే హవా!

## నూతన మున్సిపాలిటీలో వసూళ్లకు ఆటపట్టిస్తున్న ఫేక్ జర్నలిస్టులు







**జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** నూతన మున్సిపాలిటీలో కొంతమంది నకిలీ రిపోర్టర్లదే హవా కొనసాగుతోంది. ఇటు పంచాయతీల దగ్గరా, అటు అధికార కార్యాలయాల వద్దా వారే టాప్ రేంజ్‌లో తిరుగుతున్నారు. వార్తలపై శ్రద్ధ తగ్గించి, వసూళ్లదే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పత్రికా రంగాన్ని కాలుష్యం చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. వారికీ వార్తలపై ఆసక్తి ఉండదు. ఏదైనా సంఘటన చోటుచేసుకుంటే దాని వెనుక డబ్బులు దండుకోవడమే లక్ష్యంగా పని చేస్తున్నారు. ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేని ఈ నకిలీ రిపోర్టర్లు అధికారుల వద్ద వసూళ్లు చేసేందుకు హక్కుల పేరుతో బెదిరింపులకు దిగుతున్నారు. ఒకరికి రెండు మూడు పత్రికల ఫేక్ ఐడీలు, కొందరికి యూట్యూబ్ ఛానెల్‌లు, మరోవైపు ఏదో ఒక అక్రిడిటేషన్ కార్డు తగిలించుకుని ప్రభుత్వ కార్యాలయాల్లో తిష్ట వేసి కూర్చుంటున్నారు. ఒక సంస్థలో పని చేస్తూ, మరొక సంస్థ అక్రిడిటేషన్ కార్డు చూపిస్తూ తప్పుదారి పట్టిస్తున్నారు. ఇటు అధికారులకూ వీరితో లాభాలు ఉండటంతో, వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అనే ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని సంఘాలతో కలిసి అమాయకులను బెదిరించి డబ్బులు వసూలు చేయడం, సెటిల్మెంట్లు చేయడం వంటి ఘటనలు నమోదు అవుతున్నాయని సమాచారం. గుంపుగా తిరిగి బలగాన్ని చూపించి మరిన్ని ఐడీలు ముద్రించి మరిన్ని మందిని రిపోర్టర్లుగా మార్చే పనిలో పడ్డారు. వీరి దురాగతాల వల్ల నిజంగా సేవ చేసే జర్నలిస్టులకు చెడ్డ పేరు వస్తోందని సీనియర్ జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ అనుమతి పొందిన జర్నలిస్టులను గుర్తించి, ఫేక్ ఐడీలతో చెలామణి అయ్యే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడుతున్నారు. బాల్కొండ నియోజకవర్గం లో ఫేక్ విలేకరుల హవా నడుస్తుందని తోటి విలేకరుల మిత్రుల ఆరోపణలు బాల్కొండ నియోజకవర్గం లో అధికారులకు కుమ్మకై ప్రతి విషయానికి సెటిల్మెంట్ అనుకోని పంచాయతీలు భార్యాభర్తలు కానీ ఇసుక రవాణా కానీ ప్రతిదానికి బెదిరింపులకు గురి చేస్తున్నారని ప్రజలు విలేకరులపై ఆరోపణలు చేస్తున్నారు దీన్ని పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని తోటి విలేకరుల ఆవేదన భీంగల్ లో నకిలీ విలేకరుల అరాచకాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు విలేకరి అంటే డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారని ఇప్పుడు ఉన్న విలేకరులకు ఒక పని లాగా అయిపోయిందని ప్రజల ఆరోపణలు ఈ విషయంపై పోలీస్ శాఖ ఎటువంటి చర్యలు తీసుకుంటదో వేచి చూడాల్సిందే

# కూటమి ప్రభుత్వ ఏడాది సంబరం తల్లులందరికీ పండుగ అంబరం



గండేపల్లి లోఆనందంతో విద్యార్థుల తల్లి దండ్రులు కుటమి నాయకులకు పాలాభిషేకం



**కాకినాడ జిల్లా గండేపల్లి జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వ ఏడాది సంబరం – తల్లులందరికీ పండుగ.. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ "తల్లికి వందనం". ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన ప్రధాన హామీ తల్లికి వందనంను ప్రజలు నమ్మి కూటమి ప్రభుత్వంకి బ్రహ్మరధం పట్టారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయక తల్లికి వందనం పథకం అమలు చేయటం రాష్ట్రం లో పండుగ వాతావరణం కనిపిస్తుంది అని గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు అన్నారు. గండేపల్లి ఎన్టీఆర్ విగ్రహం వద్ద తల్లికి వందనం అకౌంట్లో పట్టేటువంటి విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతుల మోహనరావు మాట్లాడుతూ వైసీపీ నాయకులు అంటే పార్టీ అధ్యక్షుడు నుంచి గ్రామస్థాయి నాయకులు వరకు ఈ పథకం విషయం చాలా విమర్శలు చేశారు అని వాటన్నింటినీ లెక్కచేయకుండా తనకు తెలిసిన విద్య మాటలతో కాదు చేతలతోనే చేసి చూపించిన మా నాయకుడు, విజనరీ లీడర్, సంపద సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు తానే సాటి. విద్యా సంవత్సరం మొదలైన రోజే ఈ పథకం అమలుచేయటంతో పిల్లలు తల్లులు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.విమర్శించిన వారు జేజేలు పలుకుతున్నారు. గత ప్రభుత్వం 42లక్షల విద్యార్థులకు ఇస్తే,ఇప్పుడు మన కూటమి ప్రభుత్వం 67 లక్షల విద్యార్థులకు, పది వేల కోట్లకు పైగా భారీ నిధులు విడుదల చేయటం రాష్ట్ర చరిత్రలో, రాష్ట్రాల చరిత్రలోనే ఉండదు అని గతంలో ఈ పథకం జనవరి నెలలో అమలు పరిస్తే అప్పుడు ఆ మొత్తం కోడిపందెలకు, మద్యం సేవించుటకు ఉపయోగించేవారు, ఇప్పుడు విద్యార్థుల స్కూల్ ఫీజులు, పుస్తకాలు, ఇతర అవసరాల కోసం ఉపయోగపడతాయని తల్లులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కరు ఉంటే 13000 ఇద్దరూ ఉంటే 26000 ముగ్గురు ఉంటే 39,000 నలుగురు ఉంటే 52,000 అలా ఒక్కొక్కరికి 13000 చొప్పున తల్లుల ఖాతాలో జమవుతున్నాయి. ఈరోజు తల్లుల ఆనందంలో చిరునవ్వులు చిందిస్తున్నారని వారునాయకులకు పాలాభిషేకం చేసి, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు.

# భక్తుల రద్దీతో కిటకిటలాడిన శ్రీశైల మహా క్షేత్రం







**శ్రీశైలం జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** నంద్యాలజిల్లాలోని ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన శ్రీశైల మహాక్షేత్రం ఆదివారం భక్తజన సంద్రంతో కళకళలాడింది. వేసవి సెలవులు, ఆదివారం, సోమవారం శివునికి ప్రీతికరమైన రోజు కావడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్ల దర్శనం కోసం తరలివచ్చారు. హైదరాబాద్, నల్గొండ, మహబూబ్ నంద్యాల కర్నూలు, కడప వంటి పలు,ప్రాంతాల నుంచి భక్తులు ఈ పుణ్యక్షేత్రానికి భారీగాచేరుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణంతో కంపార్ట్మెంట్లు నిండిపోయాయి. ఈ సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆలయ ఈవో శ్రీనివాసులు తెలిపారు,,,






# జర్నలిస్ట్ దొడ్డి శ్రీనివాస్ పరామర్శించిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా





**జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాకినాడ ఒక ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం పొంది కోలుకున్న జర్నలిస్ట్ దొడ్డి శ్రీనివాసరావుని ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో వారి స్వగృహంలో ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు మరియు వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సత్యప్రభ. జర్నలిస్ట్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు మరియు పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు అండగా ఉంటామని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బయోమెట్రిక్ అప్డేట్ కోసం వెళితే ఫోటో మార్చారు



**రొళ్ల, జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** రొళ్ల మండలం ఎం.రాయపురం గొల్లహట్టి గ్రామానికి చెందిన బిలియన్న కుమారుడు శ్రేయస్సు కు ఆరేళ్లు దాటడంతో ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ కోసం మండలంలోని వటే బెట్ట సచివాలయనికి వెళ్ళాడు. బయోమెట్రిక్ అప్డేట్ చేయాలని సదరు ఉద్యోగికి బీలియన్న చెప్పారు.సదరు సచివాలయ ఉద్యోగి బయోమెట్రిక్ అప్డేట్ బదులుగా బాలుడి శ్రేయస్సు ఫోటో స్థానంలో ఇతర బాలిక ఫోటో మార్చినట్లు బాధితులు వాపోయారు.కొత్త ఫోటో అప్డేట్ అవ్వడం పట్ల బాధితులు అసంతృప్తి వ్యక్తం చేశారు.సదరు సచివాలయ ఉద్యోగిని తిరిగి బాధితుడు సంప్రదించి ఇలా ఎలా జరిగిందో చెప్పాలని కోరగా సదరు ఉద్యోగి హైదరాబాద్ కు వెళ్లి తీసుకోమని నిర్లక్ష్య సమాధానం చెప్పినట్లు బాధితుడు పేర్కొన్నాడు.అధికారులే ఇలా తప్పిదాలు చేసి నిర్లక్ష్య సమాధానం ఇస్తే ఎవరికి చెప్పుకోవాల్లో దిక్కుతోచక బాధితుడ్డు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం




**గొలుగొండ జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం గ్రామ పంచాయతీలో ఆదివారం టిడిపి కార్యకర్తలు "తల్లికి వందనం" కార్యక్రమ విజయాన్ని పురస్కరించుకొని ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జలమూరి రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెల్లపు కొండలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముగ్గురు పిల్లలు ఉన్న నక్క లక్ష్మి మాట్లాడుతూ %-% "గత ప్రభుత్వంలో ఒక్కరికి మాత్రమే అమౌంట్ వచ్చేది. ఇప్పుడైతే నా ముగ్గురు పిల్లల పేర్లకు డబ్బులు వచ్చాయి. ఇది మా కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతోంది" అని పేర్కొన్నారు. అదే విధంగా మరికొందరు మహిళలు కూడా తమ పిల్లల సంఖ్యకు అనుగుణంగా మొత్తాలూ అకౌంట్లలో జమ అయినట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బెల్లపు కొండలరావు మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను శ్రద్ధగా నెరవేర్చుతూ ముందుకు సాగుతోంది. విద్యార్థుల అకౌంట్లలో నేరుగా డబ్బులు జమ కావడం 'తల్లికి వందనం' హామీకి నిదర్శనం" అని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందుకున్న సుధాకర్ గౌడ్



**వెల్దుర్తి జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణానికి చెందిన టిడిపి తెలుగు యువత అధ్యక్షులు గుండ్రాతి సుధాకర్ గౌడ్ కు శనివారం జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష చేతుల మీదుగా ప్రశంస పత్రం, జ్ఞాపికను అందుకున్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్ గౌడ్ కె. ఈ శ్యాంబాబు పత్తికొండ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఇందుకు గుర్తించిన కలెక్టర్, శనివారం కర్నూల్ నగరం నందు ప్రపంచ రక్తదాన దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా చేతుల మీదుగా తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్ గౌడ్ ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందుకున్నారు.

# భీంగల్ ఎస్ఐ పై తప్పుడు ఆరోపణలు చేసి పోలీస్ టౌన్ లో పోలీస్ వాళ్లపై దాడికి దిగడం తప్పు అని ఎస్ఐ మహేష్ చెప్పారు





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** వాస్తవాలు వెల్లడించిన భీంగల్ ఎస్సై మహేష్ 15.06.2025 నాడు ఫిర్యాది గుగులోత్ రాము %ూ/శీ% బీను %=/శీ% రూప్ల తాండ గారు పోలీస్ స్టేషన్ వచ్చి ఇచ్చిన ఫిర్యాదు ఏమనగా ఫిర్యాదు హైదరాబాద్ నందు ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు తేదీ 13.6.2025 నాడు శుక్రవారం పూజ ఉన్నందున రూప్లతాండకు రాగా పిర్యాదు తండ్రి గుగులోత్ బీను మద్యం సేవించి అతనితో గొడవపడి అతని చెల్లెలు మరియు ఫిర్యాదు అమ్మను బూతు మాటలు తిట్టుతూ చేతులతో కొట్టినాడు. ఇట్టి విషయంలో తేదీ 14.6.2025 నాడు ఫిర్యాది 100 డైల్ చేయగా భీంగల్ పోలీస్ వారు వెళ్లగా భిను పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాది రాము ఫిర్యాదు తీసుకోవద్దంటూ బెదిరిస్తూ స్టేషన్లో న్యూసెన్స్ చేసినాడు బయట గొడవపడగా ఎస్సై మహేష్ బయటికి వచ్చి గొడవ పడుతున్న వ్యక్తులతో మాట్లాడుతుండగా అంగిదీసి నన్ను టౌన్ లో కొట్టారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఎస్సీ మహేష్ విలేఖరికి చెప్పడం జరిగింది ఫిర్యాదిని మరియు అతని అమ్మ మరియు చెల్లెల్ని బయటకు పంపియండి వారిని చూసుకుంటా అంటూ గొడవ చేసినాడు. ఇట్టి విషయంలో భీంగల్ పోలీస్ వారు గుగులోతు భిను ను కొట్టడం గానీ ఎలాంటి చర్యలు చేయలేరు. ఇట్టి విషయంలో గుగులోతు భిను భీంగల్ పోలీస్ వారిపై తప్పుడు ఆరోపణ చేస్తున్నాడు. అతని కొడుకు గుగులోతు రాము ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేయనైనది. భీంగల్ ఎస్సై పై తప్పుడు నాటకం ఆడుతున్నారని అక్కడ కొందరు వ్యక్తులు అక్కడ ఉండి ఈ గొడవని గమనిస్తూ ఎస్సై మహేష్ అక్కడికి వచ్చి గొడవ చేయదు అని తప్పు తిట్టడం గానీ కొట్టడం గానీ జరగలేదని అక్కడున్న వ్యక్తులు చెప్పడం జరిగింది నిజం ఏమిటో ఫోటోలు లేదా వీడియో చూసినంక నిజాలు బయట పడతాయని అక్కడున్న వ్యక్తులు చెప్పడం జరిగింది

# దండోరా ఆవిర్భావ దినోత్సవం

గ్రామాలు డప్పులతో దద్దరిల్లాలి.

జూలై 7 న అన్ని గ్రామాల్లో జెండా ఆవిర్భావం





**రామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ మాదిగ ల ఉద్యమం మానవతా ఉద్యమం గా మారిందని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ముప్పై ఏళ్ల క్రితం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆవిర్భవించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం అనేక త్యాగాలతో,వరుస విజయాలతో , అంతిమంగా వర్గీకరణ విజయం తో అన్ని వర్గాల ప్రజల కోసం మానవత్వ ఉద్యమం గా మారిందని గుర్తు చేస్తు ముప్పై సంవత్సరాల అనంతరం ఈ జూలై 7 న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజల సమక్షంలో జరిపే విధంగా, గ్రామాలు డప్పులతో దద్దరిల్లే విధంగాఎమ్మార్పీఎస్, మరియు అనుబంధ విభాగాలు ఇప్పటి నుండే కృషి చేయాలని పిలుపునిస్తున్నాం. కామారెడ్డి జిల్లా రామారెడ్డి, ఉప్పల్ వాయి,కన్నా పూర్, గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గ్రామ సమావేశాలు నిర్వహించడం జరిగింది. అలాగే నూతన కమిటీలను పునః నిర్మించుకోవాలని గుర్తు చేస్తు ఈకార్యక్రమంలో కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా సీనియర్ నాయకులు కొత్తోల్ల యాదగిరి మాదిగ,మండల అధ్యక్షులు రాజనర్సుమాదిగ, ఉపాధ్యక్షులు కాస్తారి శైలేష్ మాదిగ, మహిళా నాయకురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు. కన్నాపూర్ లో నూతన గ్రామ కమిటీల నియామకం జరిగింది. అధ్యక్షులు గా దేమె రాజలింగం, ఉపాధ్యక్షులు రవి, యూత్ అధ్యక్షుడు గా శాగ సంజీవ్ ఉపాధ్యక్షులు దేమ రమేష్ సభ్యులు గా కర్రోల్ల చిన్న రాజయ్య డప్పు స్వామి, భూమయ్య,రాజనర్సు మార్కు పెద్ద బాలరాజు,శాగ నరెష్, రాములు రాజేష్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

# శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల పల్లకీ ఉత్సవం



**శ్రీశైల దేవస్థానం జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణంకోసం శ్రీశైల దేవస్థానం శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (పర్కాల సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోకంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి. ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.

# ఆ రెండు మండలాలకు సంస్థగత ఎన్నికల పరిశీలకులు వీరే





**మడకశిర, జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ సంస్థగత ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. అందుకు సంబంధించిన పరిశీలకుల ఎన్నిక కు పార్టీ కార్యాలయం నుంచి కసరత్తు జరుగుతుంది.అందులో భాగంగా టిడిపిలో క్రియాశీలకంగా పని చేసిన ఇరువురు నేతలు ఎన్నికయ్యారు.హిందూపురం నియోజకవర్గం లేపాక్షి మండల టీడీపీ సంస్థగత ఎన్నికల పరిశీలాకుడిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుంచిటిగా వక్కలిగ సాదికార సమితి కన్వీనర్ పాండురంగప్ప, చిలమత్తూరు మండలం ఎన్నికల పరిశీలకులుగా టిడిపి జిల్లా కార్యదర్శి రవి భూషణ్ నియమితులైనట్లు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

# విద్యాతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపండి

హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు టి. మల్లేష్.



**కొయ్యూరు అల్లూరి, జిల్లా జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** గిరిజన యువకులు విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని తద్వారా ఉపాధి,ఉద్యోగాలకు ప్రాధాన్యత కలుగుతుందని హెల్పింగ్ హాండ్స్ సంఘం ప్రతినిధులు టి. మల్లేష్, తిరుపతి బాబు, పి. గంగరాజు లు అన్నారు. కొయ్యూరు మండలం డౌనూరు లో స్థానిక యువత కు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉన్న యువత ను స్పోర్ట్స్ పరంగా ప్రోత్సహించేందుకు ఆదివారం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో యువత కు వాలీబాల్, నెట్ లను పంపిణీ చేసినట్టు సంఘ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధి మల్లేష్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో యువత క్రీడల పట్ల ఆసక్తి ఉన్నా ముందుకు రాలేదని వీరిని ఆటలకు అవసరమైన మెటీరియల్ అందించటం ద్వారా వారిలో నైపుణ్యత గల క్రీడల్లో రాణించే విధంగా సంఘం తరుపున ప్రోత్సాహం కల్పించి వారిని మరింత ఆసక్తి గల క్రీడాకారులుగా తయారు చేయాలన్నదే తమ హెల్పింగ్ హాండ్స్ ప్రధాన ఉద్దేశం అని మల్లేష్ అన్నారు. అలాగే డౌనూరు వంటి గ్రామం అంటే తనకు తొలిత నుంచి ఇష్టపడతానని ఈ గ్రామం తో పాటు సమీప మల్లవరం తదితర గ్రామాల్లో యువత క్రీడల పట్ల ఆసక్తి చూపేందుకే తమ సంఘం ప్రోహత్సం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. గిరిజన విధ్యార్థులు విద్య లో బాగా చదివితే మంచి ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తుందని ఆ దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు గంగరాజు, తిరుపతి , గ్రామస్తులు బోనంగి అప్పారావు, గోమాం రామకృష్ణ, దొండ ప్రసాద్ పలువురు యువకులు పాల్గొన్నారు.

# ధర్మవరం గ్రామంలో మురళిరాజు పర్యటన

మట్టా వారి రజస్వల వేడుకలో మురళీ రాజు



**ప్రత్తిపాడు నియోజవర్గం జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** ధర్మవరం గ్రామానికి చెందిన మట్టా వెంకటరమణ గారి కుమార్తె రజస్వల (మెచ్యూర్ ఫంక్షన్ ) వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదిస్తున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో వైసిపీ నాయకులు బొల్లు నాగేశ్వరరావు నల్లా వెంకటేశ్వరరావు కోకనాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై వచ్చే వినతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశం









**బనగానపల్లె/నంద్యాల రూరల్ జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** ప్రజల నుంచి వచ్చిన వినతులను చిత్తశుద్ధితో పరిష్కరించి బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు %ఒ% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. నేటి ఉదయం బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్ లో మాట్లాడి ఆయా సమస్యలకు పరిష్కరించడం జరిగింది. క్షేత్రస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనపై వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించడం జరిగింది.. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# జిల్లాకు పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తాం



పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్...






**కర్నూలు ప్రతినిధి జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం జిల్లా కు పరిశ్రమలు తీసుకుని రావడానికి, విద్యాభివృద్ధికి చాలా కృషి చేస్తున్నదని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. శనివారం ఉదయం కర్నూలు పట్టణ ఉస్మానియా కాలేజీ ఆవరణలో నిర్మించిన రాష్ట్రీయ ఉచ్చతర శిక్ష అభియాన్ ( రూసా ) ఆధ్వర్యంలో ఒక కోటి రూపాయలతో నిర్మించిన అదనపు తరగతుల భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు ,మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలేజీ విద్యార్థులు మరియు సిబ్బందిని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... ఉస్మానియా కళాశాల పూర్వపు విద్యార్థి అయిన నేను రాష్ట్ర మంత్రిగా రూసా నిర్మించిన అదనపు తరగతుల భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కళాశాలలోని సిబ్బంది అందరితోనూ నాకు పరిచయాలు ఉన్నాయని తెలిపారు. ఈ కళాశాలలో చదువుకున్న వారిలో చాలామంది విదేశాల్లో స్థిరపడ్డారని , రాజకీయాల్లో కూడా బాగానే రాణిస్తున్నారని తెలిపారు. ఈ కళాశాలలో మంచి అనుభవం ఉన్న సిబ్బంది ఉన్నారని విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజును ఉద్దేశించి లెక్చరర్ గా అనుభవం ఉన్న మీరు ఈ కాలేజీ విద్యార్థులకు లెక్చరర్ గా మరియు మెంబర్ అఫ్ పార్లమెంట్ గా ఉన్న మీ అనుభవాన్ని విద్యార్థులతో పంచుకోవాలని మంత్రి కోరారు .2018 వ సంవత్సరం లో మొదలుపెట్టిన ఈ భవనాలను రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కాలంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ నిర్మాణ పనులని కూడా పూర్తి చేస్తామని తెలియజేశారు .గత ప్రభుత్వ ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి జరగలేదని తెలియజేశారు. జిల్లాలో పరిశ్రమలను తీసుకుని వచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత మంత్రిగా నేను తీసుకుంటున్నానని , కావున విద్యార్థులు మీరు చదివిన , చదువుతున్న డిగ్రీలతో పాటు అదనంగా ఉద్యోగం సాధించటానికి అవసరమైన విజ్ఞానాన్ని సమపార్జించు కోవాలని కోరారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు విద్యార్థుల సంక్షేమం కొరకు చాలా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఈ కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా విద్యార్థులకు మేలు చేసే కార్యక్రమాలు నిర్ణయాలు తీసుకుంటూ ఉండదని తెలిపారు. స్థానిక ప్రజల కోరిక మేరకు ఉస్మానియా కళాశాలలో వాకింగ్ ట్రాక్ నిర్మించే చర్యలు తీసుకుంటామని మంత్రి తెలియజేశారు. కర్నూలు పాతబస్తీలో రోడ్లు ఇరుకుగా ఉన్నాయని కావున స్థానిక ప్రజలు రోడ్లు వెడల్పు చేయటానికి సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ రూసా నిధులతో అదనపు తరగతుల నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కర్నూలు పర్యటనకు వచ్చినప్పుడు డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ స్థలాలను చూపించి వాటి నిర్మాణాలను త్వరగా పూర్తిచేసే చర్యలు తీసుకోవాలని కోరామని తెలియజేశారు. ఉస్మానియా కాలేజీ తో నాకు చాలా అనుబంధం ఉన్నదని ఎంపీ తెలుపుతూ తాను 1994- 96 సంవత్సరాల లో ఎంఏస్సీ, బీఈడీ పరీక్షలు ఈ కళాశాలలోనే రాయడం జరిగిందని తెలియజేశారు .ఈ కళాశాల విద్యార్థి ఆయన మంత్రి భరత్ ఈ కళాశాల లో అదనపు భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ స్థానిక ప్రజల కోరిక మేరకు ఉస్మానియా కాలేజీ లో వాకింగ్ ట్రాక్ కు చర్యలు తీసుకుంటామని అలాగే ట్రాఫిక్ అంతరాయం లేకుండా రోడ్ల వెడల్పు చేసే కార్యక్రమాలు చేపడతామని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు.



ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్లు మాట్లాడుతూ... 1992 బ్యాచ్ ఉస్మానియా కాలేజీ విద్యార్థి అయిన టిజి .భరత్ మంత్రిగా కళాశాలకు రావడం అదనపు భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి టి జీ .భరత్ మరియు ఎంపీ బస్తిపాటి నాగరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు , మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు , కాలేజీ ప్రిన్సిపల్ ఎస్ ఎస్ ముజామిల్, సెక్రటరీ మరియు కరస్పాండెంట్ శ్రీమతి ఆజ్రా జావేద్, రూస ఇంచార్జ్ డాక్టర్ ఎస్. గజని,కార్పొరేటర్ పరమేష్ , కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మనం చదువుకున్న పాఠశాలకు మన వంతు సహాయంగా అభివృద్ధి చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా















**కర్నూలు కలెక్టరేట్ జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** మనం చదువుకున్న పాఠశాలకు మన వంతు సహాయంగా అభివృద్ధి చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు లో సుబ్బారావు పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రాథమిక విద్య అభ్యసించిన పాఠశాల.. తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో ఆ పాఠశాలలో రూ.13 లక్షలతో చేపట్టనున్న మరమ్మతు పనులకు నందికొట్కూరు ఎమ్మెల్యే తో కలిసి జిల్లా కలెక్టర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీఎంఎఫ్ నిధుల కింద 13 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్, పెయింటింగ్, రూమ్ సీలింగ్, ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్, తదితర 5 ముఖ్యమైన పనులను చేసేందుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.... అదేవిధంగా హెడ్ మాస్టర్ తన దృష్టికి తీసుకుని వచ్చిన మిగిలిన పనులను కూడా 2 నెలల్లో శాంక్షన్ చేయించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు... తాను చదివిన పాఠశాలలో ప్రతిరోజు రెండు గంటల పాటు క్రికెట్ ఆడేవాడినని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు.. పిల్లలు పాఠశాల సమయం అయిపోయిన తర్వాత క్రీడల్లో కాసేపు పాల్గొని ఆడుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా జిల్లాలో 2 వేల 600 పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు... మనం చదువుకున్న పాఠశాలకు, చదువుకునే రోజులలో సాయం చేసిన వ్యక్తులకు తిరిగి రుణం తీర్చుకునేందుకు కృషి చేయాలన్నారు... పి4 కార్యక్రమంలో భాగంగా 69 మందిని మార్గదర్శకులుగా బంగారు కుటుంబాలకు టై అప్ చేయడం జరిగిందన్నారు... ఇందులో భాగంగా కర్నూలు నగరంలో 4 కోట్ల రూపాయలతో నిర్మించిన స్టేడియంను త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు.. నందికొట్కూరులో ఉన్న డిగ్రీ కళాశాలలో కూడా పెయింటింగ్ పనులు చేయించడం జరిగిందన్నారు... మనం చదువుకున్న పాఠశాలకు, పేదరికం లో ఉన్న ప్రజలకు మన వంతు సాయం చేయాలని కలెక్టర్ తెలిపారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ కలెక్టర్ గారు ఆయన చదివినటువంటి పాఠశాలను గుర్తుపెట్టుకుని అభివృద్ధి చేయడం అనేది చాలా గర్వించదగ్గ విషయమన్నారు.. నందికొట్కూరు ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్ కి సంబంధించిన పనులు కూడా టెండర్ దశలో ఉన్నాయన్నారు.. పదోతరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులు చాలామంది డ్రాప్ ఔట్ అవుతున్నారని పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలను తీసుకుని రావాలని కలెక్టర్ గారిని కోరారు.. నందికొట్కూరు ప్రాంతంలో ఉన్నటువంటి కుటుంబాల తలసరి ఆదాయం పెంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఈఓ శామ్యూల్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# పెస్టిసైడ్ గురించి రైతులకు అవగాహన..





**వెల్దుర్తి జూన్ 15 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని లక్ష్మీ నగరం గ్రామంలో బొటానికల్ బేస్డ్ పెస్టిసైడ్ దిగ్గజం కే.బీ బయో ఆర్గానిక్స్ వారు ఆదివారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ మరియు డెవలప్మెంట్ అధినేత సి. అనిల్ కుమార్ యాదవ్ అగ్రికల్చర్ సేల్స్ ఆఫీసర్ డి.దిలీప్ కుమార్ రెడ్డి పాల్గొని అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఆముదం, మామిడి, ప్రత్తి,మిరప మొదలగు పంటలలో చేపట్టవలసిన సమగ్ర సస్య రక్షణ చర్యలను గురించి క్లుప్తంగా వివరించారు. ఈ రైతు అవగాహన సదస్సులో దాదాపు 70 మంది రైతు సోదరులు తమ పంట పొలాల్లో ఆశించే కీటకాలు, తెగుళ్లు, పోషకాల యాజమాన్య చర్యలు గురించి నిపుణుల సలహాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# ఈ అనారోగ్య సమస్యలు ఉన్నవారు చికెన్‌ను అసలు తినకూడదు..!



మాంసాహార ప్రియులు చాలా మంది చికెన్ అంటే ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఆదివారం వచ్చిందంటే చాలు చికెన్‌తో ఏ వెరైటీ చేసుకుని తిందామా అని ఎదురు చూస్తుంటారు. ఇక బంధువులు వచ్చినప్పుడు సరే సరి. మాంసాహారం లేనిదే ముద్ద దిగదు. వారాంతాల్లో మాత్రమే కాకుండా వారం మధ్యలోనూ చికెన్‌తో వంటకాలు చేసి లాగించేవారు కూడా చాలా మందే ఉన్నారు. అయితే చికెన్ తినడం వరకు బాగానే ఉంటుంది కానీ కొందరు మాత్రం చికెన్‌ను అసలు ముట్టకూడదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పలు అనారోగ్య సమస్యలు ఉన్నవారు చికెన్‌ను తినకూడదని వారు అంటున్నారు. చికెన్‌ను అసలు ఎవరు తినకూడదు.. అన్న వివరాలను వారు తెలియజేస్తున్నారు.

**అలర్జీలు ఉన్నవారు..**

పౌల్ట్రీ.. అంటే కోళ్ల ఉత్పత్తులు అంటే అలర్జీలు ఉన్నవారు చికెన్‌ను తినకూడదు. చికెన్ అంటే కొందరికి అలర్జీ ఉంటుంది. అలాంటి వారు చికెన్‌ను తినకూడదు. తింటే శరీరంపై దద్దుర్లు ఏర్పడుతాయి. దురదలు వస్తుంటాయి. ఇలా వస్తున్నాయంటే అలాంటి వారు చికెన్‌ను తినకపోవడమే మంచిది. అయితే ఈ లక్షణాలు కొందరిలో చాలా తక్కువగా ఉండవచ్చు. కొందరికి అధికంగా కనిపిస్తాయి. కనుక అలర్జీ ఉన్నవారు చికెన్‌ను తినకూడదు. కొందరికి చికెన్‌ను తిన్నప్పుడల్లా విరేచనాలు అవుతుంటాయి. కడుపు నొప్పి వస్తుంటుంది. అయినప్పటికీ వారు చికెన్‌ను తినడం మానరు. కానీ అలాంటి లక్షణాలు కూడా అలర్జీ కిందకే వస్తాయి. కనుక వీరు కూడా చికెన్‌ను తినకూడదు. లేదంటే తీవ్రమైన ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తే అవకాశాలు ఉంటాయి.

**గౌట్ సమస్య ఉంటే..**

కొందరికి గౌట్ సమస్య ఉంటుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ అధికంగా పేరుకుపోతే గౌట్ వస్తుంది. దీని వల్ల కీళ్లలో స్ఫటికాలు ఏర్పడి వాపులకు గురవుతాయి. నొప్పి వస్తుంది. అయితే గౌట్ సమస్య ఉన్నవారు చికెన్‌ను తినకూడదు. వీరు అసలు మాంసం ముట్టకూడదు. లేదంటే శరీరంలో యూరిక్ యాసిడ్ అధికంగా ఉత్పత్తి అయి గౌట్ సమస్య మరింత పెరుగుతుంది. అప్పుడు నొప్పి, వాపులు ఇంకా ఎక్కువవుతాయి. కొందరికి కిడ్నీలు చెడిపోయి ప్రాణాపాయ పరిస్థితి తలెత్తే అవకాశాలు ఉంటాయి. కాబట్టి గౌట్ ఉన్నవారు కూడా చికెన్ జోలికి వెళ్లకూడదు. అలాగే కిడ్నీ వ్యాధులు ఉన్నవారు కూడా చికెన్‌ను తినకపోవడమే మంచిది. లేదంటే కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉంటుంది. శరీరంలో చేరే వ్యర్థాలను బయటకు పంపేందుకు కిడ్నీలు శ్రమిస్తాయి. ఇలాంటి తరుణంలో మాంసాహారం తినడం మంచిది కాదు. కాబట్టి కిడ్నీ వ్యాధులు ఉన్నా కూడా చికెన్‌కు దూరంగా ఉండాలి.

**అధిక కొలెస్ట్రాల్..**

అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నవారు కూడా చికెన్ తినకపోవడమే మంచిది. చికెన్‌లోనూ కొలెస్ట్రాల్ ఉంటుంది. దాన్ని తింటే ఆ కొలెస్ట్రాల్ మన శరీరంలో చేరుతుంది. ఆరోగ్యవంతులు అయితే ఫర్వాలేదు. కానీ అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారిలో కొలెస్ట్రాల్ మరింత ఎక్కువవుతుంది. ఇది గుండె జబ్బులను కలగజేస్తుంది. హార్ట్ ఎటాక్ కు కారణం అవుతుంది. టైప్ 2 డయాబెటిస్ వచ్చేలా చేస్తుంది. కనుక కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు చికెన్‌ను తినకూడదు. అలాగే గర్భిణీలు చికెన్ తినే విషయంలో డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. చిన్నారులకు చికెన్ పెట్టే ముందు తల్లిదండ్రులు వైద్యుల సలహాను పాటిస్తే మంచిది. వారికేమైనా అలర్జీలు ఉంటే చికెన్‌ను పెట్టకూడదు.

### బ్యాంకు కస్టమర్లకు శుభవార్త.. ఇక కిరాణ షాపుల్లోనూ

# బ్యాంకు అకౌంట్ కేవైసీ.. ఆర్బీఐ కీలక నిర్ణయం..!




బ్యాంకింగ్ కరస్పాండెంట్లు అంటే బ్యాంకు తన ఏజెంట్లుగా నియమించుకునే వ్యక్తులు లేదా సంస్థలు. ఈ వ్యక్తులు బ్యాంకు శాఖలు లేని లేదా చాలా తక్కువ బ్యాంకు శాఖలు లేని ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను అందిస్తారు. ఉదాహరణకు, మీ.. బ్యాంక్ ఖాతాల కేవైసీ అప్‌డేట్‌కు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక పెద్ద అడుగు వేసింది. ఇప్పుడు మీ కేవైసీ అప్‌డేట్ చేసుకోవడం మరింత సులభతరం అయింది. ఆర్బీఐ జూన్ 12, 2025న ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిలో కేవైసీ అప్‌డేట్ రెండు విధానాలను మార్చింది. మొదట ఇప్పుడు బ్యాంకింగ్ కరస్పాండెంట్లు అంటే మీ ప్రాంతంలోని కిరాణా దుకాణం యజమాని వంటి బ్యాంకు ఏజెంట్లు లేదా వంటి సంస్థలు కూడా కేవైసీని అప్‌డేట్ చేస్తాయి. అక్కడికి వెళ్లి మీరు ఈ పనిని పూర్తి చేసుకోవచ్చు. రెండవది బ్యాంకులు ఇప్పుడు కేవైసీ అప్‌డేట్ కోసం కనీసం మూడుసార్లు కస్టమర్లకు ముందుగానే తెలియజేయాలి. అందులో ఒకసారి లేఖ ద్వారా కూడా ఉంటుంది. కేవైసీ అప్‌డేట్ పొందడంలో సమస్యలను ఎదుర్కొనే వారికి ముఖ్యంగా గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లో నివసించే వారికి ఈ మార్పు పెద్ద ఉపశమనం కలిగిస్తుంది.

**బ్యాంకింగ్ కరస్పాండెంట్లు ఎవరు?**

బ్యాంకింగ్ కరస్పాండెంట్లు అంటే బ్యాంకు తన ఏజెంట్లుగా నియమించుకునే వ్యక్తులు లేదా సంస్థలు. ఈ వ్యక్తులు బ్యాంకు శాఖలు లేని లేదా చాలా తక్కువ బ్యాంకు శాఖలు లేని ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను అందిస్తారు. ఉదాహరణకు, మీ వీధిలోని కిరాణా దుకాణం యజమాని, స్వయం సహాయక బృందం మైక్రో ఫైనాన్స్ సంస్థ లేదా ఇతర పౌర సమాజ సంస్థ కూడా బ్యాంకు నుండి అనుమతి పొందినట్లయితే బ్యాంకింగ్ కరస్పాండెంట్లు కావచ్చు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ప్రకారం, బిజినెస్ కరస్పాండెంట్ అనేది బ్యాంకు శాఖ విస్తరించిన విభాగం. ఇది బ్యాంకింగ్ సౌకర్యాలు తక్కువగా ఉన్న ప్రాంతాలలో బ్యాంకింగ్, ఆర్థిక సేవలను అందిస్తుంది. అంటే ఇప్పుడు మీరు మీ ప్రాంతంలోని కిరాణా దుకాణదారుడి నుండి మీ కేవైసీని అప్‌డే చేసుకోవచ్చు.

**కేవైసీ అప్‌డేషన్‌లో ఆర్బీఐ ఏం మార్చింది?**

కేవైసీ అప్‌డేటింగ్ ప్రక్రియను సులభతరం చేయడానికి రిజర్వ్ బ్యాంకు రెండు ప్రధాన మార్పులను చేసింది. బ్యాంకింగ్ కరస్పాండెంట్లు ఇప్పుడు ని అప్‌డేట్ చేస్తారు. ఇప్పుడు మీ వివరాలలో ఏదైనా మార్పు చేయవలసి ఉంటే, మీరు బ్యాంకు అధీకృత బ్యాంకింగ్ కరస్పాండెంట్లు (బీసీ) ద్వారా స్వీయ-ప్రకటనను ఇవ్వవచ్చు. ఈ స్వీయ-ప్రకటన ఇప్పుడు బ్యాంకు వ్యవస్థలో ఎలక్ట్రానిక్ రూపంలో నమోదు చేస్తారు.

**ఇది ఎలా జరుగుతుంది?**

1.మీరు బీసీలో బయోమెట్రిక్ ఆధారిత ప్రామాణీకరణ ద్వారా వెళ్ళవలసి ఉంటుంది.

2. ఎలక్ట్రానిక్ మోడ్ అందుబాటులో లేకపోతే, మీరు భౌతిక రూపంలో స్వీయ-ప్రకటన ఇవ్వవచ్చు.

3. బీసీ ఈ డిక్లరేషన్, అవసరమైన పత్రాలను వీలైనంత త్వరగా బ్యాంకు శాఖకు పంపాలి. డిక్లరేషన్ లేదా పత్రాలను సమర్పించినందుకు బీసీ మీకు రసీదు ఇస్తుంది.

4. బ్యాంక్ మీ కేవైసీ రికార్డులను అప్‌డేట్ చేస్తుంది. రికార్డులు అప్‌డేట్ అయ్యాయని మీకు తెలియజేస్తుంది.

5. కేవైసీ అప్‌డేషన్ మొత్తం బాధ్యత బ్యాంకింగ్ కరస్పాండెంట్లు పై కాదని.. బ్యాంకుపై ఉంటుందని గమనించడం ముఖ్యం.

కేవైసీ అప్‌డేట్ కోసం మీకు ముందుగానే సమాచారం:

అప్‌డేట్ కోసం కనీసం మూడుసార్లు ముందుగానే కస్టమర్లకు తెలియజేయాలని బ్యాంకులను కఠినంగా ఆదేశించింది. ఇందులో, ఒకసారి లేఖ ద్వారా సమాచారం ఇవ్వడం తప్పనిసరి.

**ప్రక్రియ ఎలా ఉంటుంది?**

1. అప్‌డేట్ గడువు తేదీకి ముందు బ్యాంకు కనీసం మూడుసార్లు కస్టమర్లకు గుర్తు చేయాల్సి ఉంటుంది. ఈ సమాచారాన్ని ఇమెయిల్, లేదా అందుబాటులో ఉన్న ఇతర పద్ధతుల ద్వారా ఇవ్వవచ్చు. కానీ ఒక లేఖను ఒకసారి పంపాలి.

2. గడువు తేదీ తర్వాత కూడా కేవైసీ అప్‌డేట్ చేయకపోతే బ్యాంక్ కనీసం మూడుసార్లు రిమైండర్ పంపవలసి ఉంటుంది. అందులో మరోసారి లేఖ కూడా ఉంటుంది.

3. ఈ లేఖలలో ని ఎలా అప్‌డేట్ చేయాలి? సహాయం కోసం ఎలా సంప్రదించాలి? అప్‌డేట్ చేయకపోతే తలెత్తే సమస్యల గురించి సులభమైన సమాచారం ఉంటుంది.

4. బ్యాంకులు ఈ సమాచారం, రిమైండర్‌ల రికార్డును తమ వ్యవస్థలో ఉంచుకోవాలి. తద్వారా అది ఆడిట్ సమయంలో చూపిస్తారు.

**జనవరి 1, 2026 నాటికి అమలు**

**ఈ నిబంధన ఎందుకు?**

చాలా మంది ప్రజలు ని సకాలంలో అప్‌డేట్ చేయలేకపోతున్నందున ఈ చర్య తీసుకుంది. దీని కారణంగా వారి బ్యాంకింగ్ సేవలు అంతరాయం కలిగిస్తున్నాయి. ముఖ్యంగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ఎలక్ట్రానిక్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ స్కాలర్‌షిప్, ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన కింద తెరిచిన ఖాతాలలో కేవైసీ అప్‌డేట్‌లు భారీగా పెండింగ్‌లో ఉన్నాయి. దీని కారణంగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడంలో ప్రజలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఖాతాలలో కేవైసీ అప్‌డేట్‌లు భారీ సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయని గమనించినట్లు ఆర్బీఐ తెలిపింది. అందుకే ఆర్బీఐ బ్యాంకులు, ముఖ్యంగా గ్రామీణ, సెమీ-అర్బన్ శాఖలలో కేవైసీ అప్‌డేట్‌ల కోసం శిబిరాలను నిర్వహించాలని, ప్రత్యేక ప్రచారాలను నిర్వహించాలని సూచించింది. అలాగే, అటువంటి ఖాతాలను సక్రియం చేయడంలో సానుభూతి వైఖరిని అవలంబించాలని బ్యాంకులను కోరింది.

### చేసేదీ కూలీ పని, ఉన్నది 40 గజాల ఇల్లు.. రూ.

# కోట్లు టాక్స్ కట్టాలంటూ ఐటీ నోటీసులు..!



ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్ జిల్లాలోని చేనేత నగరం పిలు?వాకు చెందిన మొహల్లా రాణా పట్టి మహాదేవ్‌లో నివసిస్తున్న సుభాష్‌కు రూ.7 కోట్ల నోటీసు అందింది. సుభాష్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆదాయపు పన్ను శాఖ అతనికి ఈ నోటీసు పంపింది. నోటీసు వచ్చినప్పటి నుండి ఆ ప్రాంతంలో కలకలం రేపుతోంది. ఫిర్యాదు తర్వాత, అధికారులు ఈ విషయంపై తీవ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్ జిల్లాలోని చేనేత నగరం పిలు?వాకు చెందిన మొహల్లా రాణా పట్టి మహాదేవ్‌లో నివసిస్తున్న సుభాష్‌కు రూ.7 కోట్ల నోటీసు అందింది. సుభాష్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆదాయపు పన్ను శాఖ అతనికి ఈ నోటీసు పంపింది. నోటీసు వచ్చినప్పటి నుండి ఆ ప్రాంతంలో కలకలం రేపుతోంది. ఫిర్యాదు తర్వాత, అధికారులు ఈ విషయంపై తీవ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయంలో అధికారుల నుండి న్యాయమైన దర్యాప్తు జరగాలని కార్మికుడు డిమాండ్ చేశాడు. హాపూర్‌లోని పిలు?వాలోని మొహల్లా రాణా పట్టి మహాదేవ్‌లో నివసించే సుభాష్ చాలా సంవత్సరాలుగా కూలీగా పనిచేస్తున్నాడు. అతను తన కుటుంబాన్ని కూలీపని చేసి, పోషించుకుంటున్నాడు. అయితే, ఫిబ్రవరి 2024లో ఆదాయపు పన్ను శాఖ నుండి సుభాష్ ఇంటికి నోటీసు వచ్చింది. కానీ సుభాష్ ఈ నోటీసును పట్టించుకోలేదు. ఇప్పుడు మరోసారి 10 నుండి 15 రోజుల క్రితం, అతనికి ఆదాయపు పన్ను శాఖ నుండి మరో నోటీసు పంపింది. ఇందులో రూ.7 కోట్ల లావాదేవీ జరిగిందని ప్రస్తావించింది. ఈ నోటీసు తర్వాత, కార్మికుడు సుభాష్ నిద్రపట్టలేదు. అతని కాళ్ళ కింద నుండి నేల జారిపోయినంత పనైంది. ఈ విషయం గురించి సుభాష్ ఇప్పుడు సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చాడు. దీంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సుభాష్ ఆ ప్రాంతంలో 40 గజాల ఇంట్లో నివసిస్తున్నాడు. సమాచారం ప్రకారం, 2020-21 సంవత్సరంలో, దోహ్రానాలోని ఒక ఆసుపత్రి నుండి కి సంబంధించిన రెండు పెద్ద లావాదేవీల గురించి ఆదాయపు పన్ను శాఖకు సమాచారం అందింది. ఈ లావాదేవీలో సుభాష్ పేరు కూడా ప్రస్తావనకు వచ్చింది. సమాచారం ప్రకారం, సుభాష్ పేరుతో లలో లావాదేవీలు జరిగాయి. దాదాపు రూ. 3,27,40,680 తోపాటు రూ. 3,75,74,0850 లావాదేవీలు నమోదు అయినట్లు చెబుతున్నారు. లావాదేవీ ఆధారంగా, హాపూర్‌లోని ఆదాయపు పన్ను శాఖ అధికారి ఫిబ్రవరి 9, 2024న నోటీసు జారీ చేసి, ఫిబ్రవరిలో సుభాష్‌కు సమాధానం అడిగారు. కానీ సుభాష్ ఈ మొత్తం ప్రక్రియ గురించి పెద్దగా అవగాహన లేదు. అందుకే అతను నోటీసుకు సమాధానం ఇవ్వలేదు. నోటీసును పట్టించుకోలేదు. నోటీసుకు సమాధానం అందకపోవడంతో, శాఖ కఠినంగా వ్యవహరించడంతో, సుభాష్ అధికారులను సంప్రదించి న్యాయం కోసం వేడుకున్నాడు. ఈ మొత్తం విషయంలో న్యాయమైన దర్యాప్తు నిర్వహించాలని సుభాష్ అధికారులను వేడుకున్నాడు. ఈ విషయం వెలుగులోకి వచ్చిన తర్వాత, అధికారులు కూడా సీరియస్‌గా తీవ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ మొత్తం కేసులో, సుభాష్ పత్రాల దుర్వినియోగం జరిగిందనే అనుమానం వ్యక్తమవుతోంది. ఇప్పుడు దర్యాప్తు తర్వాతే సుభాష్ కు రూ.7 కోట్ల లావాదేవీకి మధ్య సంబంధం ఏమిటో స్పష్టమవుతుంది.

# డ్రై ఫ్రూట్స్ ధరలు భారీగా పెరగనున్నాయా..? అసలు కారణం ఇదే



దీని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తుంది. ముఖ్యంగా డ్రైఫ్రూట్స్ విషయంలో భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో డ్రై ఫ్రూట్స్, గింజల ధరలు మరింత పెరగవచ్చు. పాకిస్తాన్ ద్వారా దిగుమతులపై నిషేధం విధించనుంది. ఆఫ్ఘనిస్తాన్-ఇరాన్ నుండి సరఫరా అంతరాయం కారణంగా.. ఇరాన్ యుద్ధ ప్రభావరం మరింతగా ఉండనుంది. ఇజ్రాయెల్ ఇరాన్‌పై వైమానిక దాడి చేసింది. దీనికి ప్రతిస్పందనగా ఇరాన్ ఇజ్రాయెల్ వైపు 150 కి పైగా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. దీని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తుంది. ముఖ్యంగా డ్రైఫ్రూట్స్ విషయంలో భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో డ్రై ఫ్రూట్స్, గింజల ధరలు మరింత పెరగవచ్చు. పాకిస్తాన్ ద్వారా దిగుమతులపై నిషేధం విధించనుంది. ఆఫ్ఘనిస్తాన్-ఇరాన్ నుండి సరఫరా అంతరాయం కారణంగా ఈ ఉత్పత్తుల ధరలు ఇప్పటికే 15 శాతం నుండి 100 శాతానికి పెరిగాయి. ఇప్పుడు ఈ వివాదం కారణంగా వ్యాపారులు మరింత సంక్షోభాన్ని ఎదుర్కోవలసి రావచ్చు. భారతదేశంలో డ్రై ఫ్రూట్స్‌ను ఎక్కువగా దిగుమతి చేసుకునే దేశాలు ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్. ఈ దేశాల నుండి వచ్చే పిస్తా, ఖర్జూరం, ఎండుద్రాక్షలకు ప్రతి సంవత్సరం డిమాండ్ చాలా ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా రంజాన్, ఇతర పండుగల సమయంలో వాటి డిమాండ్ గరిష్టంగా ఉంటుంది.

**పిస్తాపప్పులు, ఖర్జూరాలు, ఎండుద్రాక్షలు దిగుమతి:** ఇరాన్ ద్వారా ఆఫ్ఘన్ మూలానికి చెందిన డ్రై ఫ్రూట్స్ దిగుమతిపై విధించే సుంకంపై స్పష్టత ఇవ్వాలని వ్యాపారులు ఇటీవల కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కానీ ఇప్పుడు ఇరాన్ -ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత పరిశ్రమకు కొత్త సవాలును తెచ్చిపెట్టింది. ప్రపంచంలోనే అతిపెద్ద డ్రై ఫ్రూట్స్ ఉత్పత్తి చేసే దేశాలలో ఇరాన్ ఒకటి. దీనితో పాటు ఇరాన్ పిస్తాపప్పు ఉత్పత్తి చేసే దేశం. దీనిని భారతదేశం కూడా పెద్ద ఎత్తున దిగుమతి చేసుకుంటుంది. అలాగే మజాఫతి, పియారోమ్ వంటి ఇరానియన్ ఖర్జూర రకాలు భారతదేశంలో చాలా ప్రసిద్ధి చెందాయి. ప్రతి సంవత్సరం దాదాపు 2,700 టన్నుల ఇరానియన్ ఖర్జూరాలు భారతదేశానికి దిగుమతి అవుతాయి. ఇరానియన్ ఎండుద్రాక్షలు, ముఖ్యంగా కాశ్మీరీ రకానికి చెందిన బంగారు, ఆకుపచ్చ ఎండుద్రాక్షలు భారతీయ వినియోగదారులలో బాగా ప్రాచుర్యం పొందాయి. 2023 సంవత్సరంలో దాదాపు 1,000 టన్నుల ఎండుద్రాక్షలు ఇరాన్ నుండి దిగుమతి అయ్యాయి.ట్రేడ్ ఎకానమీ వెబ్‌సైట్ ప్రకారం.. భారతదేశం ప్రతి సంవత్సరం దాదాపు %వి%1.47 బిలియన్ల విలువైన డ్రై ఫ్రూట్స్, గింజలను దిగుమతి చేసుకుంటుంది. ఇరాన్, అమెరికా, ఆస్ట్రేలియా దీనికి ప్రధాన ఎగుమతిదారులు. భారతదేశం ఎక్కువగా దిగుమతి చేసుకునే ఉత్పత్తులలో పిస్తాపప్పులు, ఖర్జూరాలు, ఎండుద్రాక్ష, బాదం. వాల్‌నట్‌లు ఉన్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ వివాదం ఇరాన్ నుండి సరఫరా నెట్‌వర్క్‌ను ప్రభావితం చేయవచ్చు. ఇది భారతదేశంలో ఈ వస్తువుల లభ్యతను తగ్గించవచ్చు. ధరలు మరింత పెరగవచ్చు.

### ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం యూజర్లకు

# గుడ్‌న్యూస్.. తగ్గనున్న టైమింగ్..




డిజిటల్ చెల్లింపుల రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన యూపీఐ, భారతదేశంలో దైనందిన జీవితంలో ఒక భాగంగా మారింది. నగదు రహిత లావాదేవీలను సులభతరం చేస్తూ, కోట్లాది మంది ప్రజల ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేసింది. ఇప్పుడు యూపీఐ వినియోగదారులకు మరో శుభవార్త. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తీసుకున్న తాజా నిర్ణయంతో, జూన్ 16 నుంచి యూపీఐ లావాదేవీలు మరింత వేగంగా, సమర్థవంతంగా జరగనున్నాయి. ఈ మార్పులు ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి ప్రముఖ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా లావాదేవీలు జరిపే వారికి ఎలాంటి ప్రయోజనాలు కల్పిస్తాయి, ఎన్‌పీసీఐ నిర్దేశించిన ఈ మార్పుల వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం. దేశంలో డిజిటల్ చెల్లింపుల విప్లవానికి నాంది పలికిన యూపీఐ లావాదేవీలు ఇకపై మరింత వేగంగా జరగనున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) తీసుకున్న కీలక నిర్ణయంతో జూన్ 16 నుంచి ఈ మార్పులు అమలులోకి వస్తాయి. వినియోగదారులకు మెరుగైన అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఎన్‌పీసీఐ ఈ చర్యలు చేపట్టింది. యూపీఐ సేవలకు సంబంధించిన వివిధ ఏపీఐల ప్రతిస్పందన సమయాన్ని ఎన్‌పీసీఐ తగ్గించింది. నగదు రహిత లావాదేవీలతో భారతీయుల దైనందిన జీవితాన్ని యూపీఐ సులభతరం చేసింది. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎన్‌పీసీఐ నిరంతరం కొత్త నిబంధనలు జారీ చేస్తూ ఉంటుంది. తాజా ఆదేశాల మేరకు జూన్ 16 కల్లా తమ వ్యవస్థలలో అవసరమైన మార్పులు చేసుకోవాలని ఎన్‌పీసీఐ తన సభ్యులను ఆదేశించింది. ఎన్‌పీసీఐ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం, తరచుగా ఉపయోగించే యూపీఐ ఏపీఐలు లావాదేవీ స్థితిని తనిఖీ చేయటం, లావాదేవీ రద్దు (ట్రాన్సాక్షన్ రివర్సల్) వంటి వాటికి గతంలో ఉన్న 30 సెకన్ల ప్రతిస్పందన సమయాన్ని 10 సెకన్లకు తగ్గించారు. అడ్రస్ ధ్రువీకరణ (పే, కలెక్ట్) యూపీఐ ఏపీఐకి సంబంధించిన ప్రతిస్పందన సమయాన్ని కూడా 15 సెకన్ల నుంచి 10 సెకన్లకు కుదించారు. ఈ మార్పులు రెమిటర్ బ్యాంకులు, లబ్ధిదారుల బ్యాంకులు, ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లకు (పీఎస్పీలు) లాభం చేకూర్చుతాయి. వేగవంతమైన ప్రతిస్పందన సమయాలతో, యూపీఐ వినియోగదారులు సులభంగా లావాదేవీలు పూర్తి చేయవచ్చు. ఫెయిలైన లావాదేవీలను రద్దు చేయటం, చెల్లింపుల స్థితిని తనిఖీ చేయటం వంటివి ఇప్పుడు కేవలం 10 సెకన్లలో పూర్తవుతాయి, ఇది గతంలో ఉన్న 30 సెకన్లతో పోలిస్తే గణనీయమైన మెరుగుదల. "పైన పేర్కొన్న సవరణలు వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచటానికి ఉద్దేశించినవి. సవరించిన సమయాల్లో ప్రతిస్పందనలు జరిగేలా సభ్యులు తమ వ్యవస్థలలో అవసరమైన మార్పులు చేసుకోవాలి. భాగస్వామి చివరన ఏమైనా ఆధారపడటం ఉంటే, వర్తకుల స్థాయిలో ఏమైనా మార్పులు చేయాల్సి వస్తే, వాటిని కూడా తదనుగుణంగా చూసుకోవాలి" అని ఎన్‌పీసీఐ తన సర్క్యులర్‌లో పేర్కొంది.

### మీ కారు ఏసీ కూలింగ్ తగ్గుతోందా?

# ఈ పొరపాట్లు కావచ్చు.. ఇలా చేయండి



మీ కూలింగ్ వ్యవస్థ జీవితాన్ని పొడిగిస్తాయి. ఈ సాధారణ అలవాట్లను చేర్చడం ద్వారా మీరు మీ కారు ఏసీ మరింత సమర్థవంతంగా నడుస్తుందని నిర్ధారించుకోవచ్చు. ఇంధన ఖర్చులు, నిర్వహణను ఆదా చేస్తూ మిమ్మల్ని సౌకర్యవంతంగా ఉంచుకోవచ్చు. కారులో.. ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ బాగా పనిచేసే కారు ఎయిర్ కండిషనర్ విలాసవంతమైనదిగా, అవసరమైనదిగా మారుతుంది. అయితే, చాలా మంది డ్రైవర్లు తెలియకుండానే తమ %ూజ% సామర్థ్యాన్ని తగ్గిస్తారు. దీనివల్ల ఇంధన వినియోగం పెరుగుతుంది. అలాగే తగినంత కూలింగ్ ఉండదు. కొన్ని సాధారణ పద్ధతులు దాని సామర్థ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తాయి. ఇంధనాన్ని ఆదా చేస్తాయి. మీ కూలింగ్ వ్యవస్థ జీవితాన్ని పొడిగిస్తాయి. ఈ సాధారణ అలవాట్లను చేర్చడం ద్వారా మీరు మీ కారు ఏసీ మరింత సమర్థవంతంగా నడుస్తుందని నిర్ధారించుకోవచ్చు. ఇంధన ఖర్చులు, నిర్వహణను ఆదా చేస్తూ మిమ్మల్ని సౌకర్యవంతంగా ఉంచుకోవచ్చు. కారులో చల్లగా ఉండటానికి మీకు సహాయపడే సాధారణ చిట్కాల గురించి తెలుసుకుందాం. వేసవిలో మంచి ఎయిర్ కండిషనర్ లేకుండా కారులో ప్రయాణించడం కష్టంగా అనిపిస్తుంది. సంవత్సరంలో ఈ సమయంలో ఏసీ మిమ్మల్ని చల్లగా ఉంచడానికి మాత్రమే కాకుండా వేడి సంబంధిత అనారోగ్యాలను నివారించడానికి కూడా చాలా అవసరం. మీకు సహాయం చేయడానికి మీ కారు సామర్థ్యాన్ని పెంచడంలో మీకు సహాయపడే 5 చిట్కాల గురించి తెలుసుకుందాం. కారును నీడలో పార్క్ చేయండి: ఎప్పుడు కూడా కారును నీడలో పార్క్ చేయడం మంచిది. కానీ చెట్టు కింద, నీడతో కప్పి ఉండే ప్రదేశంలో పార్కింగ్ చేయడం వల్ల చాలా తేడా ఉంటుంది. ప్రత్యక్ష సూర్యకాంతిలో పార్క్ చేసిన కారు అంతర్గత ఉష్ణోగ్రతలు బయటి గాలి కంటే చాలా ఎక్కువగా ఉంటాయి. దీని వలన మీ ఏసీ కూల్ కావడానికి సమయం పడుతుంది. ప్రారంభించే ముందు వేడి గాలిని బయటకు పంపండి: మీరు ఆన్ చేసే ముందు మీ కారును వెంటిలేట్ చేయాలి. కారు స్టార్ట్ చేసే ముందు కారు విండోను కొద్దిసేపు తెరిచి ఉంచాలి. ఇలా చేయడం వల్ల మీ కారు ఉష్ణోగ్రత తగ్గుతుంది. దీనివల్ల వేగంగా కూలింగ్ అవుతుంది. ప్రత్యక్ష సూర్యకాంతికి దూరంగా కారును పార్కింగ్ చేయడం: కారును చల్లగా ఉంచడం వల్ల మెరుగ్గా పని చేస్తుంది. మీ కారును ప్రత్యక్ష సూర్యకాంతి నుండి లేదా నీడలో దూరంగా ఉంచడం వల్ల వేడెక్కడం నివారించబడుతుంది. ఏసీ బాగా చల్లబరచడం సులభం అవుతుంది.

ఏసీ కండెన్సర్ శుభ్రంగా ఉంచుకోండి: కారు ఏసీ కండెన్సర్ ప్రయాణిస్తున్న గాలి ప్రవాహంలోకి అదనపు వేడిని విడుదల చేయడం ద్వారా రిఫ్రిజెరాంట్‌ను చల్లబరుస్తుంది. గాలి ప్రవాహ మార్గం ధూళి, శిధిలాలతో మూసుకుపోతుంది. ఫలితంగా కూలింగ్ సామర్థ్యం తగ్గుతుంది. మీ కారు ఏసీ కండెన్సర్‌ను క్రమం తప్పకుండా శుభ్రం చేసుకోవడం చాలా ముఖ్యం. రీసర్క్యులేషన్ మోడ్‌ను ఆన్ చేయండి: కారు ఏసీని కాసేపు ఆన్ చేసిన తర్వాత చల్లని గాలి వచ్చినప్పుడు మీరు రీసర్క్యులేషన్ మోడ్‌ను ఆన్ చేయాలి. రీసర్క్యులేషన్ మోడ్ బయటి గాలిని తీసుకోకుండా, కారు క్యాబిన్‌లో అందుబాటులో ఉన్న గాలిని ఉపయోగించుకునేలా చేస్తుంది. ఈ మోడ్ ఏసీ చాలా కష్టపడకుండా కారును త్వరగా చల్లబరచడానికి సహాయపడుతుంది. మీ కారు ఏసీని క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేయించుకోండి: మెరుగైన శీతలీకరణ కోసం మీ కారు ఏసీని సకాలంలో సర్వీసింగ్ చేయించుకోవడం ముఖ్యం. ఇది ఏసీ ఉత్తమ స్థితిలో ఉందని, సరైన కూలింగ్‌ను అందిస్తుందని నిర్ధారిస్తుంది. ఏసీలు ఏడాది పొడవునా ఉపయోగంలో ఉండవు. ఎందుకంటే వర్షాకాలం, చలికాలంలో ఏసీ వాడకం తక్కువగా ఉంటుంది. ఎక్కువగా ఉపయోగించుకునేది కేవలం సమ్మర్‌లోనే. ఉపయోగంలో లేనప్పుడు దుమ్ము లేదా ధూళి పేరుకుపోవచ్చు. మీ ఏసీని సర్వీసింగ్ చేయించుకోవడం వల్ల దాని సామర్థ్యం పెరుగుతుంది. సన్‌షేడ్ ఉపయోగించండి: బయట పార్కింగ్ చేసేటప్పుడు మీ విండ్‌షీల్డ్‌లో రిఫ్లెక్టివ్ సన్‌షేడ్ ఉండటం వల్ల అంతర్గత ఉష్ణోగ్రత పెరుగుదల గణనీయంగా తగ్గుతుంది. ఇది మీ ఏసీ నుండి అవసరమైన కూలింగ్ అందిస్తుంది. తక్కువ సమయంలోనే ఎక్కువ కూలింగ్ అవుతుంది. ఇంజిన్ ఆఫ్ చేసే ముందు ఏసీ ఆఫ్ చేయండి: మీరు మీ గమ్యస్థానానికి చేరుకోవడానికి కొన్ని నిమిషాల ముందు మీ ఏసీని ఆపివేయడం లేదా ఇంజిన్‌ను ఆపివేయడం మంచి అలవాటు. ఇది సిస్టమ్ ఎండిపోయేలా చేస్తుంది. వెంట్లలో బూజు పెరుగుదలను నివారిస్తుంది. ఇది చెడు వాసనలకు దారితీస్తుంది. కాలక్రమేణా సామర్థ్యాన్ని తగ్గిస్తుంది.

# క్రూడ్ భగ్గు




అంతర్జాతీయ కమోడిటీ మార్కెట్లో ముడిచమురు ధరలు ఒక్క రోజులో భారీగా పెరిగాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర ఒక దశలో 78.50 డాలర్లకు ఎగబాకినప్పటికీ.. మళ్లీ కాస్త తగ్గి 74.80 డాలర్ల వద్ద స్థిరపడింది. ముడిచమురు ఎగుమతి దేశాల్లో ఒకటైన ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు జరపడం ఇందుకు ప్రధాన కారణం. ఇజ్రాయెల్ దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ ఇప్పటికే హెచ్చరించింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగితే బ్రెంట్ క్రూడాయిల్ రేటు 80 డాలర్లు దాటేయవచ్చని కమోడిటీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరాన్ అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడి చేసిన ఇజ్రాయెల్.. ఆ దేశ చమురు కేంద్రాలను మాత్రం తాకలేదు. ప్రస్తుతం ఇరాన్ 21 లక్షల బ్యారెళ్ల ముడిచమురును ఎగుమతి చేస్తోంది. భవిష్యత్‌లో ఇజ్రాయెల్ ఇరాన్ చమురు సరఫరాకు భంగం కలిగించినా, ఇరాన్ స్ట్రెయిట్ ఆఫ్ హార్మజ్ నుంచి ఆయిల్ సరఫరాను అడ్డుకున్నా ధరలు మళ్లీ 100 డాలర్ల దిశగా దూసుకెళ్లవచ్చన్న ఆందోళనలూ వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ క్రూడ్ సరఫరాలో 20 శాతం ఈ సముద్ర మార్గం ద్వారానే జరుగుతుండడమే ఇందుకు కారణం ముడిచమురు ధరల పెరుగుదలతో ఐఓసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ వంటి దేశీయ ఇంధన విక్రయ కంపెనీలపై తీవ్ర ప్రభావం పడనుంది. క్రూడ్ ధర ఒక డాలర్ పెరిగితే, మన ఇంధన కంపెనీల లాభానికి రూ.200-300 కోట్ల వర కు గండి పడుతుందని అంచనా. పెయింట్ల కంపెనీల తయారీ వ్యయాల్లో సగం వాటా ముడిచమురుదే. పెయింట్ల తయారీదారుల్లో ఇండిగో పెయింట్స్ 2.63 శాతం, బెర్జర్ పెయింట్స్ 0.59 శాతం, ఏషియన్ పెయింట్స్ 0.14 శాతం నష్టపోయాయి. టైర్ల తయారీదారుల్లో సియట్, అపోలో టైర్స్ ఒక శాతానికి పైగా నష్టపోయాయి.

**సామాన్యుడిపై ప్రభావమెంత..?**

ముడిచమురు ధర 80 డాలర్లు దాటి మరింత ఎగబాకితే దేశీయంగా ఇంధన కంపెనీలు పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచాల్సి రావచ్చు. దాంతో వాహనదారులపై భారం పెరగడంతో పాటు సరుకు రవాణా వ్యయం పెరుగుతుంది. ముడిచమురు ధరల పెరుగుదల కారణంగా దిగుమతుల వ్యయం పెరిగితే కరెంట్ ఖాతా లోటును నిర్దేశిత లక్ష్యం మేరకు కట్టడి చేయడం సాధ్యపడదు.



# ఆ విషయంలో సామ్ బయటపడినట్టేనా?

సౌత్ స్టార్ హీరోయిన్ సమంత గత కొన్నాళ్లుగా ఏదొక విషయంలో వార్తల్లోనే నిలుస్తూనే ఉంది. రీసెంట్ గా నిర్మాతగా మారిన సమంత మొదటి సినిమా శుభంతోనే మంచి హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. సౌత్ స్టార్ హీరోయిన్ సమంత గత కొన్నాళ్లుగా ఏదొక విషయంలో వార్తల్లోనే నిలుస్తూనే ఉంది. రీసెంట్ గా నిర్మాతగా మారిన సమంత మొదటి సినిమా శుభంతోనే మంచి హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. అయితే గత కొన్నాళ్లుగా సమంత పర్సనల్ లైఫ్ విషయంలో కూడా పలు వార్తలొస్తున్నాయి. ఫ్యామిలీ మ్యాన్ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో సమంత ప్రేమలో ఉందని, త్వరలోనే వారిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని కూడా వార్తలొచ్చాయి. అయితే ఈ విషయంపై అటు సమంత కానీ, ఇటు రాజ్ కానీ ఎవరూ ఇప్పటివరకు ఓపెన్ అయి మాట్లాడింది లేదు. ఫ్యామిలీ మ్యాన్2 సిరీస్ తర్వాత నుంచి రాజ్ తో సమంతకు మంచి బాండింగ్ ఏర్పడిందనేది మాత్రమే బయటకు చెప్తూ వస్తున్నారు. ఇదిలా ఉంటే సమంత ఇక తన రిలేషన్‌షిప్ ను సీక్రెట్ ఉంచడం లేదని ఫ్యాన్స్ చెప్తున్నారు. దానికి కారణం సమంత రీసెంట్ గా తన సోషల్ మీడియాలో చేసిన పోస్ట్. సమంత తాజాగా తన ఇన్‌స్టా టైమ్ లైన్ లో రాజ్ నిడిమోరు మరియు తన ఫ్రెండ్ తో కలిసి పికిల్ బాల్ ఆడుతున్న పోస్ట్ ను షేర్ చేసింది. ఈ పోస్ట్ చూసిన తర్వాత ఆమె ఫ్యాన్స్ ఇకనైనా తమ బంధాన్ని అఫీషియల్ గా అనౌన్స్ చేసి బయట వస్తున్న వార్తలకు చెక్ పెట్టాల్సిన టైమ్ వచ్చిందని కామెంట్ చేస్తున్నారు. గతంలో కూడా సమంత తన సోషల్ మీడియా మంత్లీ ర్యాప్ ను షేర్ చేసింది. అందులో కూడా రాజ్ ఓ అందమైన ఫోటోలో కనిపించాడు. ఇప్పటికే సమంత, రాజ్ చాలా చోట్ల కలిసి కనిపించారు. రీసెంట్ గా ఇద్దరూ కలిసి గుడికి కూడా వెళ్లడంతో సమంత ఆధ్యాత్మికత ప్రభావం రాజ్ కు కూడా అంటుకుందని అందరూ అనుకున్నారు. నాగచైతన్య, సమంత విడిపోయిన తర్వాత చైతన్య మరో పెళ్లి చేసుకుని హ్యాపీ గా ఉన్న నేపథ్యంలో సమంత కూడా తన ఆనందాన్ని వెతుక్కోవాలని అందరూ అభిప్రాయపడుతున్నారు. ఇక కెరీర్ విషయానికొస్తే సమంత ప్రస్తుం రక్త్ బ్రహ్మాండ్ తో పాటూ మా ఇంటి బంగారం అనే సినిమాల్లో నటిస్తోంది.

# వెంకటేష్ కోసం గురూజీ హోమ్ వర్క్..?



రైటర్ గా ఉన్నప్పుడు త్రివిక్రమ్ తో ఎక్కువ సినిమాలు చేసిన స్టార్ హీరో వెంకటేష్ మాత్రమే. ఆయన నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలకు అదిరిపోయే పంచ్ డైలాగ్స్ రాశారు త్రివిక్రమ్ శ్రీనివాస్. రైటర్ గా ఉన్నప్పుడు త్రివిక్రమ్ తో ఎక్కువ సినిమాలు చేసిన స్టార్ హీరో వెంకటేష్ మాత్రమే. ఆయన నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలకు అదిరిపోయే పంచ్ డైలాగ్స్ రాశారు త్రివిక్రమ్ శ్రీనివాస్. ఐతే ఆ తర్వాత ఆయన డైరెక్టర్ గా మారి సినిమాలు చేస్తున్నారు. త్రివిక్రం దర్శకుడిగా మారిన తర్వాత ఆయన మొదటి ఆప్షన్ హీరోగా వెంకటేష్ అవుతాడని అనుకోగా అది కాస్త చాలా టైం పట్టింది. రైటర్ గా ఉన్నప్పుడు కలిసి పనిచేసిన వెంకటేష్, త్రివిక్రమ్ కలిసి సినిమా చేయడం కుదరలేదు. ఫైనల్ గా ఇన్నాళ్లకు ఈ కాంబో సినిమా రాబోతుంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత విక్టరీ వెంకటేష్ చేసే సినిమా త్రివిక్రమ్ డైరెక్షన్ లోనే అని తెలుస్తుంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ అఫీషియల్ అనౌన్స్ మెంట్ ఉంటుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. ఐతే వెంకటేష్ సినిమా కోసం త్రివిక్రమ్ తన హోమ్ వర్క్ మొదలు పెట్టాడని తెలుస్తుంది. అదేంటి గురూజీ ఇలా పెన్ను పడితే అలా కథ కథనం మాటలు వచ్చేస్తాయి కదా అనుకోవచ్చు. నిజమే కానీ వెంకటేష్ తో సినిమా అంటే కొన్ని అంచనాలు ఉంటాయి. ఆల్రెడీ రైటర్ గా వెంకటేష్ కి అదిరిపోయే వన్ లైనర్స్ ఇచ్చిన త్రివిక్రమ్ ఈసారి దర్శకుడు ఇంకా రైటర్ గా వాటిని మించి పంచ్ డైలాగ్స్ రాయాలి. దానికోసం కొంత హోమ్ వర్క్ చేయాల్సిందే అని ఫిక్స్ అయ్యారు. అదీగాక గుంటూరు కారం సినిమా చూసిన తర్వాత చాలామంది త్రివిక్రమ్ రైటింగ్ మీద కామెంట్స్ చేశారు. గురూజీ పెన్నులో ఇంక్ అయిపోయింది అని కూడా విమర్శించారు. సో నెక్స్ట్ సినిమాతో వాటికి సమాధానం చెప్పాల్సి ఉంటుంది. వెంకటేష్ తో తీసే సినిమాకు త్రివిక్రమ్ స్పెషల్ కేర్ తీసుకుంటున్నారని తెలుస్తుంది. ఇప్పటికే స్టోరీ లాక్ అవ్వగా ఫైనల్ స్క్రిప్ట్ ని సిద్ధం చేసే పనిలో గురూజీ బిజీగా ఉన్నారట. అసలైతే త్రివిక్రం వెంకటేష్ కి బదులుగా అల్లు అర్జున్ తో సినిమా చేయాల్సింది. కానీ అట్లీ మధ్యలో ఎంటర్ అయ్యే సరికి త్రివిక్రమ్ మరో హీరోని వెతుక్కోక తప్పలేదు. వెంకటేష్ తో త్రివిక్రం చేసే సినిమా కోసం తెలుగు సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. మరి ఈ కాంబో సినిమా ఏ రేంజ్ సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి.

# రెండు భారీ టార్గెట్స్ తో శర్వానంద్..!



యువ హీరో శర్వానంద్ మనమే తర్వాత కాస్త గ్యాప్ ఇచ్చి ఈసారి ఒకేసారి రెండు భారీ సినిమాలతో రాబోతున్నాడు. అందులో ఒకటి మళ్లీ తన మార్క్ ఎంటర్టైనర్ ప్రాజెక్ట్ తో వస్తుండగా మరొకటి మాస్ ఎంటర్టైనర్ తో వస్తున్నాడు శర్వానంద్. శర్వానంద్ హీరోగా శ్రీవిష్ణుతో సామజవరగమన తో హిట్ అందుకున్న డైరెక్టర్ రామ్ అబ్బరాజు డైరెక్షన్ లో వస్తున్న సినిమా నారి నారి నడుమ మురారి. ఈ సినిమాలో శర్వానంద్ సరసన సంయుక్త మీనన్, సాక్షి వైద్యలు హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ సాంగ్ ఆడియన్స్ ని అలరించింది. ఇక దీనితో పాటు శర్వానంద్ సంపత్ నంది కాంబినేషన్ లో భోగి అనే సినిమా వస్తుంది. ఈ సినిమా మాస్ యాక్షన్ మూవీగా రాబోతుంది. సంపత్ నంది ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ చేస్తున్న ప్రాజెక్ట్ కాబట్టి సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని తెలుస్తుంది. ఈమధ్యనే రిలీజైన భోగి ఫస్ట్ గ్లింప్స్ తోనే అదుర్స్ అనిపించారు. శర్వానంద్ ఈ రెండు సినిమాల మీద పూర్తిగా ఫోకస్ పెట్టాడని తెలుస్తుంది. యువ హీరోలంతా కూడా హిట్లు సూపర్ హిట్లతో 100 కోట్లు కూడా కొట్టేస్తున్న ఈ టైం లో సినిమాలు సక్సెస్ చేసుకోలేక వెనకపడ్డాడు శర్వానంద్. అందుకే రాబోతున్న సినిమాల విషయంలో మరింత జాగ్రత్త వహిస్తున్నాడని తెలుస్తుంది. రామ్ అబ్బరాజు ఆల్రెడీ హిట్ కొట్టి ఆడియన్స్ పల్స్ పట్టేశాడు కాబట్టి అతనితో చేస్తున్న నారి నారి నడుమ మురారి సినిమా ఆడియన్స్ కి మంచి ఎంటర్టైన్మెంట్ అందించేలా ఉంటుందని చెప్పొచ్చు. మరోపక్క సంపత్ నంది సినిమా కూడా పవర్ ఫుల్ టైటిల్ మంచి నేపథ్యంతో రాబోతుందని తెలుస్తుంది. సో ఈ రెండు సినిమాలతో శర్వానంద్ మంచి కంబ్యాక్ ఇచ్చే అవకాశం ఉంది. నారి నారి నడుమ మురారి ఫ్యామిలీస్ మెచ్చేలా ఉంటుందని తెలుస్తుండగా సంపత్ నంది తో చేస్తున్న భోగి మాత్రం మాస్ మసాలా బొమ్మగా వస్తుంది. మరి శర్వానంద్ లోని మాస్ ని సంపత్ నంది ఎలా వాడుకున్నాడు అన్నది సినిమా వస్తేనే చెప్పగలం. ఈ రెండిటితో పాటు శర్వానంద్ ఒక రైడర్ బ్యాక్ డ్రాప్ మూవీ కూడా చేస్తున్నాడని తెలిసిందే. లూజర్ ఫేమ్ అభిలాష్ ఈ మూవీని డైరెక్ట్ చేస్తున్నారు. యువి క్రియేషన్స్ బ్యానర్ లో వంశీ, ప్రమోద్ ఈ మూవీని నిర్మించనున్నారు.

# షష్టిపూర్తి.. ఫ్యామిలీ ఆడియన్స్ ఫిదా!



టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్.. కీలక పాత్రలో నటించిన లేటెస్ట్ సినిమా షష్టిపూర్తి. లేడీస్ టైలర్ మూవీ వచ్చిన అనేక ఏళ్ల తర్వాత ఆయన నటి అర్చనతో ఇప్పుడు మళ్ళీ స్క్రీన్ షేర్ చేసుకున్నారు. టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్.. కీలక పాత్రలో నటించిన లేటెస్ట్ సినిమా షష్టిపూర్తి. లేడీస్ టైలర్ మూవీ వచ్చిన అనేక ఏళ్ల తర్వాత ఆయన నటి అర్చనతో ఇప్పుడు మళ్ళీ స్క్రీన్ షేర్ చేసుకున్నారు. రూపేష్ చౌదరి హీరోగా నటించగా.. ఆకాంక్ష సింగ్ హీరోయిన్ గా యాక్ట్ చేశారు. అయితే నిర్మాత కూడా మూవీ హీరోనే. రూపేషే నిర్మించారు. మ్యూజిక్ మాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించారు. పవన్ ప్రభ దర్శకత్వం వహించిన ఆ సినిమా.. ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రూపొందింది. మంచి అంచనాల మధ్య నిన్న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే రిలీజ్ కు ముందు మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ సాలిడ్ రెస్పాన్స్ అందుకుంది. మేకర్స్ బాగానే మూవీని ప్రమోట్ చేశారు. ఇప్పుడు ఫ్యామిలీ ఆడియన్స్ ను ఆకట్టుకుని సందడి చేస్తోంది షష్టిపూర్తి మూవీ. వారిని థియేటర్స్ కు రప్పిస్తోంది. మంచి టాక్ తో అలరిస్తోంది. కుటుంబ ప్రేక్షకులు తప్పకుండా చూడాలనేలా మూవీ ఉందని కొందరు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అశ్లీలతకు, అసభ్యతకు తావు లేని క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా కొనియాడుతున్నారు. రివ్యూస్ కూడా ఇస్తున్నారు. అయితే అనవసరపు కమర్షియల్ హంగుల జోలికి పోకుండా డైరెక్టర్ మంచిగా సినిమా తీశారని చెబుతున్నారు. తాను చెప్పాలనుకున్న కథను నీట్ గా.. నిజాయితీగా స్క్రీన్ పై ఆవిష్కరించారని అంటున్నారు. షష్టిపూర్తి మూవీ ఒక మంచి ఆలోచన నుంచి పుట్టిందని అంటున్నారు. సినిమా అంతా నిజ జీవితానికి బాగా కనెక్ట్ అవుతుందని చెబుతున్నారు. అదే సమయంలో దూరంగా ఉన్న తల్లిదండ్రులను కలపాలని ఒక కొడుకు చేస్తున్న భావోద్వేగాలపై డైరెక్టర్ ఫుల్ గా ఫోకస్ చేశారని అంటున్నారు. దాదాపు సీన్స్ అన్నీ ఎమోషనల్ గా రాసుకున్నారని చెబుతున్నారు. కుటుంబ విలువలు, తల్లిదండ్రుల పట్ల గౌరవం, సంప్రదాయాలకు పెద్ద పీట వేసి కథ రాసుకున్నారని అంటున్నారు. కాగా.. తల్లిదండ్రుల మధ్య ఉన్న దూరాన్ని తగ్గించడానికి ఒక కుమారుడి చిన్న పోరాటమే షష్టిపూర్తి సినిమా! మూవీ మొత్తాన్ని పూర్తిగా కుటుంబ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకొని తెరకెక్కించినట్లు క్లియర్ గా తెలుస్తోంది.



# ఎన్టీఆర్ 'డ్రాగన్' కోసం ఏం చేశారంటే...!

కేజీఎఫ్, సలార్ సినిమాలతో సౌత్ ఇండియాలోనే కాకుండా పాన్ ఇండియా రేంజ్‌లో భారీ విజయాలను సొంతం చేసుకున్న దర్శకుడు ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్‌తో సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. కేజీఎఫ్, సలార్ సినిమాలతో సౌత్ ఇండియాలోనే కాకుండా పాన్ ఇండియా రేంజ్‌లో భారీ విజయాలను సొంతం చేసుకున్న దర్శకుడు ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్‌తో సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్‌ను అనుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. వర్కింగ్ టైటిల్ గా డ్రాగన్‌ను అనుకుంటున్న మేకర్స్ త్వరలోనే సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు షురూ చేసే అవకాశాలు ఉన్నాయి. డ్రాగన్ సినిమాలో హీరోయిన్‌గా రుక్మిణి వసంత్ నటిస్తుంది. ఈ సినిమాలో ప్రకాష్ రాజ్‌తో పాటు పలువురు సీనియర్ నటీ నటులు కనిపించబోతున్నారు. ఈ సినిమాలో భారీ యాక్షన్ సన్నివేశాలు ఉండబోతున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం 'డ్రాగన్' సినిమాకు సంబంధించిన రెండు షెడ్యూల్స్ పూర్తి అయ్యాయి. త్వరలోనే మరో షెడ్యూల్‌ను ప్లాన్ చేస్తున్నారు. అందుకోసం ఒక భారీ సెట్టింగ్‌ను వేయించారు. ఆ సెట్టింగ్‌లో డ్రాగన్ సినిమాకు సంబంధించిన యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరుపబోతున్నట్లు తెలుస్తోంది. సినిమాకే హైలైట్‌గా నిలిచే ఆ యాక్షన్ సన్నివేశాల కోసం ఈ భారీ సెట్‌ను దర్శకుడు ప్రశాంత్ భారీగా వేయిస్తున్నాడు. ఈ మధ్య కాలంలో ప్రశాంత్ నీల్ సినిమాల్లో భారీ సెట్స్ కనిపిస్తూ ఉన్నాయి. ఆ సెట్స్ అన్నింటికి మించి ఈ సెట్ ఉండే విధంగా ప్లాన్ చేస్తున్నారు అంటూ సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఎన్టీఆర్ ప్రస్తుతం వార్ 2 సినిమా షూటింగ్‌లో పాల్గొనేందుకు రెడీ అవుతున్నాడు. త్వరలోనే ఆ సినిమాకు సంబంధించిన పాట చిత్రీకరణలో పాల్గొంటాడని తెలుస్తోంది. ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కలిసి నటిస్తున్న వార్ 2 సినిమాను ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఇక ఎన్టీఆర్ డ్రాగన్ సినిమాను మొదట 2026 సంక్రాంతికి విడుదల చేయాలని భావించారు. కానీ అందుకు పరిస్థితులు అనుకూలించే అవకాశం లేదని తేలిపోయింది. అందుకే సినిమాను 2026 సమ్మర్‌కి వాయిదా వేయాలని నిర్ణయించారు. ఇప్పటికే కొత్త విడుదల తేదీ విషయంలో మేకర్స్ ఒక నిర్ణయానికి వచ్చారు అంటూ సమాచారం అందుతోంది. మిస్ వరల్డ్ సుచాత కేజీఎఫ్ రెండు పార్ట్‌లు బాక్సాఫీస్ వద్ద సాధించిన విజయంతో పాటు సలార్ 1 సినిమా దక్కించుకున్న రికార్డ్‌ల నేపథ్యంలో డ్రాగన్ సినిమా అత్యధిక వసూళ్లు సాధించే విధంగా దర్శకుడు ప్రశాంత్ నీల్ రూపొందించే అవకాశాలు ఉన్నాయి అంటూ ఎన్టీఆర్ ఫ్యాన్స్ చాలా నమ్మకంగా ఉన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559